జవుళి, జూట్ పరిశ్రమలలో నిరుద్యోగ సమస్య

పరిశీలనకు త్వరలో కమిటీ ఏర్పాటు

కోయంబత్తూరు, జనవరి 2

జవుళి, జూట్ పరిశ్రమలలో నిరుద్యోగ సమస్యను పరిశీలించి, పరిష్కార మార్గాన్ని కనిపెట్టడానికై, ఒక సంఘాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామని, కేంద్ర కార్మికమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడిక్కడ చెప్పారు.

విశాలాంధ్ర

[illegible]5850

సంపుటి 6 ॥ విజయవాడ శుక్రవారం పుష్యం 13-1879 [జనవరి 3-1958] సంచిక 271

బ్రిటిష్ విమానంచే ఆల్బేనియా భూభాగం ఉల్లంఘన

లండన్, జనవరి 1

ఒక బ్రిటిష్ విమానం నిన్న ఆల్బేనియా భూభాగాన్ని ఉల్లంఘించిందని, [illegible] రేడియో నేడు తెలిపింది. ఈ విమానాన్ని ఒక ఆల్బేనియన్ విమానాశ్రయంలో దింపివేశారు.

పశ్చిమఇరియన్ ఇండొనేషియాకే చెందాలని నెహ్రూస్పష్టీకరణ

శాంతిమార్గాలద్వారా ఈసమస్యను పరిష్కరించుకోవాలని ఢిల్లీపత్రికాగోష్ఠిలోవివరణ

శిఖరాగ్రసమావేశంజరగాలన్న టిటో సూచనకు ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 2

"పశ్చిమ ఇరియన్ ఇండొనేషియాకే చెందాలి. హాలెండ్ ఇండొనేషియాలమధ్య శాంతియుత పరిష్కారం ద్వారా ఇది జరగాలి" అని ప్రధాని నెహ్రూ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో పశ్చిమ ఇరియన్ సమస్యపై భారత ప్రభుత్వ అభిప్రాయాన్ని ప్రకటించారు.

అయితే ఈ సమస్యను గురించి భారత ప్రభుత్వం ఆందోళన చెందుతున్నప్పటికీ, ఇండొనేషియా, హాలెండ్‌లమధ్య పరిష్కారం సాధించడానికి తాము ఎట్టి చర్యలు తీసుకోలేదని నెహ్రూ చెప్పారు.

ఢిల్లీలో ఇండొనేషియా అధ్యక్షుడు సోకర్నో, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ మకాం చేసేటప్పుడు వారిరువురి [illegible] సంభాషణలు జరిగే ప్రతిపాదన ఏదీ లేదని నెహ్రూ వివరించారు. [illegible] వారిద్దరూ కలుసుకోవచ్చు. అయితే వారిమధ్య నిర్దిష్టమైన సంప్రదింపులు జరగాలనే ప్రతిపాదన ఇండొనేషియానుంచిగాని, బ్రిటన్ నుంచిగాని రాలేదు. భారత ప్రభుత్వం అలాంటి ప్రతిపాదన చేయలేదనికూడా నెహ్రూ తెలిపారు.

భాషా వివాదం

రాజభాషా వివాదాన్ని గురించి నెహ్రూ ప్రస్తావిస్తూ కోపతాపాలు లేకుండా ఈ విషయాన్ని ఆలోచించాలన్నారు. స్నేహ సహకార పూర్వక వాతావరణంలోనే దీని పరిష్కారం సాధ్యం, ఉత్తరాదివారు దక్షిణాదిపైగాని, దక్షిణాదివారు ఉత్తరాదిపైగాని నిర్ణయాలను రుద్దడం అసాధ్యం, అవాంఛనీయం. ఉత్తరాదిన దక్షిణాదిన అత్యధిక సంఖ్యాక ప్రజలకు ఆమోదయోగ్యమైన నిర్ణయాలను మనం రూపొందించాలి అని అన్నారు.

ఇంగ్లీషు స్థానంలో హిందీని 1965 వ సంవత్సరంలోగా ప్రవేశపెట్టాలన్న గడువును గురించి ప్రశ్నించగా నెహ్రూ ఇలా అన్నారు:

"ఈ విషయాలలో పట్టువిడుపులు లేకుండా వుండాలనిలేదు. నాకేదో సహేతుకంగా కనిపిస్తున్నది కాబట్టి దానినే అనుసరించాలని కాకుండా, ఇతరుల విన్నూతా భావాలకు నేను ప్రాముఖ్యం ఇస్తాను. అవసరమయితే ఎంతో ముఖ్యమయిన విషయాలలోనూ సంహేతువాదాన్ని వదలిపెట్టడానికికూడా నేను సిద్ధమే."

టిటో, పోలిష్ ప్రతిపాదనలు

యూరప్‌లో అణ్వస్త్రాలు లేని మండలాన్ని ఏర్పర్చాలంటూ పోలిష్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదన గురించి ప్రశ్నించగా, "ఆ ప్రతిపాదనను, యుద్ధాన్ని తగ్గించే ఏ ప్రతిపాదనలకైనా మనం స్వాగతం పలకాలని భావిస్తా" అని చెప్పారు.

శాంతిని గురించి చర్చించడానికి శిఖరాగ్ర సమావేశం జరపాలని యుగోస్లావియా అధ్యక్షుడు టిటో చేసిన విజ్ఞప్తిని మీరు ఆమోదిస్తారా అని ప్రశ్నించగా, "నేను పూర్తిగా ఆమోదిస్తాను" అని నెహ్రూ చెప్పారు.

పెట్రోలియం కంపెనీలు

దేశం [illegible] పెట్రోలియం సరఫరాలను [illegible] కంపెనీలను జాతీయం చేసే ప్రతిపాదన లేదని నెహ్రూ [illegible] "మా ద్వితీయ [illegible] లక్ష్యం [illegible], వస్తువుల ఉత్పత్తిలోకి రావాలని చెబుతాను. అయితే అది పక్షాల లక్ష్యం. మన తక్షణ కర్తవ్యం కాదు" అన్నారు.

నాగా కొండ ప్రాంతాలలో పరిస్థితి సరియైన మార్గంలో, మెల్లగానైనా సరే నడుస్తోందని నెహ్రూ పేర్కొన్నారు. గత రెండు మూడు మాసాలలో అక్కడ హింసాకాండ జరగలేదని చెప్పారు. కొత్తగా నిర్మిత మైన నాగా ప్రాంత కమిషనర్ సరిహద్దులోని బర్మా అధికారులతో ఉభయదేశాల మధ్యగల సరిహద్దులను గురించి చర్చించాలని కోరామన్నారు.

సిక్కింలో టిబెట్ సరిహద్దువరకూ భారత ప్రభుత్వం రోడ్డు నిర్మిస్తున్నదని, ఇక 10 మైళ్ళ రోడ్డు మాత్రమే పూర్తి కావలసివుందని చెప్పారు. చైనా వారు తమవైపున రోడ్డునిర్మించి ఈ రోడ్డుతో కలుపుతారు. వారి రోడ్డు పూర్తి అయ్యేలోగానే మన రోడ్డు పూర్తి కావచ్చునని నెహ్రూ అన్నారు.

"అనేక కారణాలవల్ల టిబెట్ వర్తకంలో చాలాభాగం భారత దేశంతోగాని, భారతదేశంద్వారాగాని జరపవలసివుంది. సరుకుల రవాణా కోసం లాసా నుంచి ఇండియాకు విమాన సర్వీసు నడపడానికి ప్రైవేట్ కంపెనీ అనుమతికోరింది. మాకు అభ్యంతరం లేదని చెప్పాం. దీనిపై ఇంకా నిర్ణయం జరగలేదు.

పంజాబ్‌లో, హిందీ ఆందోళనను విరమించిన దృష్ట్యా, భాషాసమస్యను ఇప్పుడు ఎలాపరిష్కరిస్తారు అని అడగ్గా "ఈ సమస్య ఏనాడో ప్రకటించి పరిష్కారమైందనుకుంటాను. దానినిమళ్ళీ [illegible] ఉద్దేశంలేదు" అని అన్నారు.

ప్రాంతీయ పథకాన్ని సవరించి పట్టు[illegible] అకాలీ నాయకుడు తారాసింగ్ ఇటీవల చేసిన ప్రకటనను గురించి ప్రశ్నించగా, "పంజాబ్‌లో హిందువులుగాని, సిక్కులుగాని సత్యాగ్రహం చేయపోతే తోచదు" అని జవాబు చెప్పారు.

అమెరికా రష్యాల మధ్య సత్సంబంధాలు

సోవియట్ నాయకులకు ఐక్ కొత్తసంవత్సర సందేశం

గెట్టిస్‌బర్గ్, జనవరి 1

అమెరికా, సోవియట్ దేశాలమధ్య మంచి సంబంధాలను ఏర్పరిచేందుకు 1958 లో అమెరికా ప్రభుత్వం అన్నివిధాల ప్రయత్నిస్తుందని అధ్యక్షుడు ఐసెన్‌హోవర్, [illegible] సోవియట్ నాయకులు పంపిన కొత్త సంవత్సర సందేశానికి జవాబు పంపుతూ తెలిపారు.

ఈ రెండు దేశాలమధ్య సంబంధాలకు శాంతియుత సహజీవన సూత్రం ప్రాతిపదిక కాగలదని కొత్త సంవత్సరాది సందర్భంలో ఆశిస్తున్నామని సోవియట్ నాయకులు వోరోషిలోవ్ బుల్గానిన్, కృశ్చేవ్‌లు ఐసెన్‌హోవర్‌కి సందేశం పంపారు.

ఐసెన్‌హోవర్ వోరోషిలోవ్ పేరిట పంపిన జవాబులో ఇలా అన్నారు:

"మీకూ, ప్రధాని బుల్గానిన్‌కీ, కృశ్చేవ్‌కీ అమెరికా ప్రజల తరఫున నేను ప్రత్యభినందనలను అందజేస్తున్నాను. శాంతినీ, మానవజాతి అంతటి ఆశయమయిన సంతుష్ట జీవితాన్నీ, కొత్త సంవత్సరం పొడుగునా సోవియట్ ప్రజలు అనుభవింతురుగాక అని ఆశిస్తున్నాను.

"సోవియట్, అమెరికా, తదితర ప్రజలమధ్య సహకారభావం పెంపొందింపబడగలదని నేను హృదయపూర్వకంగా విశ్వసిస్తున్నాను. అమెరికా ప్రభుత్వం ఇందుకు అన్నివిధాలా కృషి చేయగలదని మీకు హామీ ఇస్తున్నాను."

[illegible] పురంలో జరిగిన ఘటనలపై న్యాయవిచారణ జరపాలని ప్ర. సో. పార్టీ కార్యవర్గం కోరింది.

ఇండొనేషియాలో నౌకాయానం

మార్చినుండి తిరిగి మామూలు దశకు రాగలదు

జకార్తా, డిసెంబరు 31

ఇటీవల డచ్చి నౌకా కంపెనీలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంవల్ల కొంత చిందరవందరయిన ఆంతరంగిక నౌకాయానం మార్చినెలలో తిరిగి మామూలు దశకు వస్తుందని ఇండొనేషియా నౌకా రవాణాశాఖ మంత్రి కె. మెండోర్ నాజిర్ నేడు తెలిపారు.

ఇండొనేషియాలో మొత్తం మూడువేల ఓడలున్నాయి. వీటిమధ్య నౌకారవాణా అంతా కె. పి. యమ్. డచ్చి నౌకాకంపెనీ గుత్తసొమ్ముగా ఉండేది. ప్రభుత్వం ఇటీవల ఆ కంపెనీని స్వాధీనం చేసిననాటినుండి ఈ నౌకారవాణా ఇంచుమించు స్తంభించిపోయింది. జపానునుండి, మరికొన్ని దేశాలనుండికూడా నౌకలను బాడుగకు తీసుకొని ప్రభుత్వం ఉపయోగించబోతూందని ఆయన తెలిపారు.

రక్షణశాఖ ఉద్యోగుల జీతాల హెచ్చింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 31

నెలకు 500 రూపాయలకు మించని జీతం తీసుకునే రక్షణశాఖ ఉద్యోగులకు, కరువుభత్యం రెండున్నర రూపాయలు హెచ్చించినట్లు రక్షణ మంత్రిత్వశాఖ నేడు ప్రకటించింది. ఈ హెచ్చింపు 1957 జూలై నుంచి అమలులోకి వచ్చినట్లు భావిస్తారు.

మయూరుభంజ్‌లో [illegible] తొమ్మిదిమంది చనిపోయారు.

కూచిపూడి నృత్యానికి ఢిల్లీలో జేజేలు!

అఖిల భారత ప్రజానాట్యమండలి వార్షికోత్సవాలలో ఆంధ్ర ప్రతిభ

('విశాలాంధ్ర' ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 1

ఇక్కడ రామలీలా మైదానంలో ప్రత్యేకంగా నిర్మించబడ్డ "నటరాజ నగర్"లో అఖిలభారత ప్రజానాట్య మండలి ఏడవ వార్షికోత్సవ సభలు ఉత్సాహంగా జరిగాయి.

సభను శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ ప్రారంభించారు. (తొలిరాత్రులు ఇవి వరకే [illegible]) అంతకు పూర్వం ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ వి. శ. వి. రావుగారు స్వాగతం పలికారు. అంజర్కీ అహ్వానిస్తూ అఖిల భారత ప్రజానాట్యమండలి గత 15 సంవత్సరాలుగా దేశానికి చేస్తున్న సేవను వివరించారు. ఇటువంటి [illegible] సంస్థకు ప్రభుత్వం పోషించినప్పుడే దేశం బాగుపడుతుందనికూడా వక్కాణించారు. ఆ తరువాత శ్రీ కె. ఎ. అబ్బాస్ ప్రపంచం నలుమూలలనుంచి వచ్చిన శుభాకాంక్షలు చదివి వినిపించారు.

రాత్రి వైజ్ఞానికోత్సవాలలో ఇంచుమించు వందమంది కళాకారులు పాల్గొన్నారు. ఇందులో అస్సామ్ దళానికిచెందిన శ్రీమతి హీరణ్మయి బోరా పాడిన "సోలా" పాట ప్రజల్ని బాగా ఆకర్షించింది. ఆ తరువాత పశ్చిమబెంగాల్ వారు చేసిన "రస్నర్ కాళ్ళన్న" ఆ రోజు కార్యక్రమంలో శిఖరాగ్రమైనది. ఆరోజు కార్యక్రమంలో ఆంధ్ర దళానికిచెందిన శ్రీ కోరాడ నరసింహారావుగారు చేసిన కూచిపూడి నృత్యాన్ని ఢిల్లీ పత్రికలు చాలా కొనియాడాయి. ఆ సాయంత్రమే భారతదేశానికి విచ్చేసిన రష్యన్ సాంస్కృతికదర్శన్ని శ్రీ బలరాజ్ సహానీ సభాసదులకు పరిచయం చేశారు.

రెండోరోజు రాజకుమారి అమృత కౌర్ చిత్రకళా ప్రదర్శనం ప్రారంభించారు. ఆరోజు వైజ్ఞానికోత్సవాలలో ఆంధ్రశాఖకుచెందిన వేణు మాధవ్‌గారు చేసిన ధ్వని అనుకరణ ప్రత్యేక స్థానం చేకూర్చుకుంది.

మూడోరోజు కార్యక్రమం ప్రఖ్యాత ఆంధ్రనటులు అంకరాజు శంకర్రావుగారు - అభినందన వాక్యలతో ప్రారంభమైంది. వైజ్ఞానికోత్సవాలలో ఆంధ్ర బృందానికి చెందిన సంగీత్‌కుమార్ "కాలరి నృత్యం" ప్రజలందర్నీ ముగ్ధుల్ని చేసింది. ఇంతవరకూ జరిగిన కార్యక్రమాలలో ఇది తలమానికంగావుందని ఢిల్లీ పత్రికలన్నీ కొనియాడాయి. ఈ నృత్యాన్ని ప్రత్యేక లైటింగు ఏర్పాట్లు చేసిన కుమార్‌జీని ప్రేక్షకులంతా అభినందించారు.

నాలుగోరోజు కార్యక్రమంలో రాజమండ్రి రాఘవ కళాసమితివారు ప్రదర్శించిన "భయం" నాటకం అందరినీ ముగ్ధుల్ని చేసింది.

దేశం నలుమూలలనుంచి యించుమించు వెయ్యిమందికిపైగా ప్రతినిధులు విచ్చేశారు. ఆహ్వాన సంఘంవారు వీరందరికి చక్కని సౌకర్యాలు కలుగజేసి వీరిని జయప్రదం చేయడానికి పాటు పడుతున్నారు. ఆంధ్ర దేశంనుంచి శ్రీ గరికిపాటి రాజారావు గారి అధ్యక్షతన ఉపనాయకుని అరవైమంది ప్రతినిధులతో ఒక దళం ఈ సమావేశాలలో పాల్గొంటున్నది.

కాశ్మీర్ సమస్యను ఈసారి శాసన సభలో చర్చించరట

పాక్ మంత్రి వివరణ

ఢాకా, జనవరి 1

పాకిస్తాన్ కేంద్ర శాసనసభ ఈ వారంలో ప్రారంభం కానున్నది. ఈ సమావేశంలో కాశ్మీర్ సమస్య [illegible] ప్రతినిధిగా డాక్టర్ గ్రాహం వ్యవహరిస్తున్నారు కనుక, ఇప్పుడీ సమస్యను చర్చించరాదని ప్రభుత్వం అనుకున్నదట.

పాక్ దేశీయ వ్యవహారాలశాఖ మంత్రి మీర్ గులామ్ అలీ తాల్పూర్ నిన్న పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఈ విషయం తెలిపారు.

కేరళ విద్యాబిల్లు

సుప్రీంకోర్టుకు నివేదనపై నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 2

కేరళ విద్యాబిల్లును సుప్రీంకోర్టుకు నివేదించాలన్న నిర్ణయంగురించి నేను పత్రికా గోష్ఠిలో ప్రశ్నలకు నెహ్రూ ఇలా జవాబిచ్చారు:

"ఆ బిల్లు రాజ్యాంగానికి అనుగుణంగా వున్నదా లేదా అనే సమస్యను సుప్రీం కోర్టుకు నివేదించవలెనా. ప్రైవేట్ వ్యక్తులు సుప్రీంకోర్టుకు ఈ బిల్లును సవాలు చేస్తారనే విషయంలో సందేహం లేదు. ప్రైవేట్ విద్యాలయాలవల్ల కాలయాపన కాకుండా, మేము దానిని సుప్రీం కోర్టుకు పంపడం మంచిదనుకున్నాం. కేరళ ప్రభుత్వానికి ఈ విషయంలో వున్న అధికారాలను పలాయించకుండా రాజ్యాంగానికి విరుద్ధంగా ప్రవర్తించడం అనేది మా ఉద్దేశ్యం."

ప్రదేశ్ కమ్యూనిస్టు ప్రత్యేక మహాసభ ప్రారంభం

ఆంధ్రకేసరి ప్రకాశం, డాక్టర్ అతల్, వాసిరెడ్డిగార్ల మరణానికి సంతాపం

విజయవాడ, జనవరి 2

నేడు ఉదయం 10 గంటలకు ఇక్కడి రామమోహన లైబ్రరీహాల్లో ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు ప్రత్యేక మహాసభ ప్రారంభమైంది. ప్రజానేత వాసిరెడ్డి భాస్కరరావు, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశంపంతులు, డాక్టర్ మదన్ అతల్ గార్ల మరణానికి సానుభూతి వ్యక్తం చేస్తూ తీర్మానించారు. రెండు నిముషాలసేపు ప్రతినిధులంతా మౌనంగా నిలబడ్డారు.

ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుంచి 200 మంది ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొంటున్నారు. శ్రీయుతులు నీలం రాజశేఖరరెడ్డి, గుంటూరు బాపనయ్య, బద్దం ఎల్లారెడ్డి గార్లతో [illegible] ఎన్నుకొన్నారు.

సంతాపతీర్మానాలు

అభ్యుదయ రచయితగాను, ప్రజాకవిగాను 'మా భూమి', 'ముందడుగు' 'పోతుగడ్డ' నాటక కర్తగాను ఆంధ్ర సాహిత్య సేవ చేసిన కామ్రేడ్ వాసిరెడ్డి - భాస్కరరావు అకాల మరణానికి ఈ మహాసభ విచారం వ్యక్తం చేస్తూ, కామ్రేడ్ భాస్కరరావు ఆశయసిద్ధికి కృషి చేస్తామని శపథం చేస్తూ తీర్మానించింది.

భారత స్వాతంత్ర్య పోరాటంలో అనేక త్యాగాలుచేసి, ఆంధ్ర కేసరిగా పేరొంది చిరకాలం తెలుగు ప్రజలకు సేవచేసిన శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి మరణానికి ఈ మహాసభ సంతాపం ప్రకటించింది.

[illegible]

(మిగతా 3 వ పేజీలో)

హేవిళంబి నామ సంవత్సర
చాంద్రమాన పుష్య మాసం
త్రయోదశి 4 - 37
రోహిణి 0 - 11

విశాలాంధ్ర

శుక్రవారం 3-1-58
13 పుష్యం 1879

మాతృభాషలో విద్యాబోధన

ఆంధ్ర, మద్రాసు, మైసూరు ముఖ్య మంత్రులు మహాబలిపురంలో సమావేశమై రాజభాషనుగురించి, మాతృభాషలో విద్యా బోధననుగురించి చర్చించారు. చర్చల అనంతరం వారొక ప్రకటన చేస్తూ, హిందీయే ఎప్పటికైనా భారతదేశానికి రాజభాషగా ఉండాలని అంగీకరించారు. అయితే 1965 నాటికి హిందీని అధికార భాషగా చేయటం సాధ్యం కాదు, కనుక ఆ తరువాత కొంతకాలంపాటు ఇంగ్లీషు కూడా హిందీతోపాటు అధికార భాషగాఉండాలని సూచించారు. బోధనాభాష విషయమై చర్చించి, కళాశాలదశలోనైతం ప్రాంతీయ భాషలోనే విద్యాబోధన జరగాలని అభిప్రాయపడినట్లుకూడా తెలుస్తున్నది.

రాజభాషా కమిషన్ నివేదిక వెలువడినప్పటి నుంచీ, భాషా సమస్యపై దేశమంతటా తీవ్రమైన వాగ్వాదాలు జరుగుతున్నాయి. ఈ కమిషన్ రెండు ముఖ్యమైన సూచనలు చేసింది. 1965 నాటికి భారతదేశ అధికారభాషగా హిందీని ప్రవేశ పెట్టాలని మొదటి సూచన. దేశమంతటా కళాశాల దశలో విద్యాబోధన హిందీలో జరగాలనేది రెండవ సూచన. భారతదేశ అధికార భాషగా హిందీ ఉండాలని ప్రజాస్వామ్యవాదులందరూ అంగీకరిస్తున్నారు. 1965నాటికి ఇంగ్లీషు స్థానంలో అధికార భాషగా హిందీని ప్రవేశపెట్టడం కూడా కష్టసాధ్యమైన విషయమేమీ కాదు. కాని దేశమంతటా కళాశాలల్లో విద్యాబోధన హిందీలో జరగాలనే సూచన మాత్రం తీవ్ర ప్రతిఘటనకు గురిఔతున్నది.

విద్యాబోధన కళాశాల దశలో సైతం మాతృభాషలోనే జరగాలనేది విద్యావేత్తలందరూ ఆమోదించినసూత్రం. స్వతంత్రం పొందిన ఆసియా దేశాలన్నిటిలోను మాతృభాషలోనే విద్యాబోధన జరపటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇటీవల బర్మా ప్రధాని యూనూ ప్రసంగిస్తూ, 'పరాయిభాషలో విద్యాబోధన జరగాలనటం, పరాయివాని ముక్కుతో గాలి పీల్చటం వంటిదే'నని తీవ్రంగా విమర్శించారు.

భారతదేశంలో హిందీతో పాటు ఇతర ప్రాంతీయ భాషలు కూడా వున్నాయి. వీటిలో పెక్కు భాషలు, ముఖ్యంగా తమిళ, ఆంధ్ర కన్నడ, మళయాళ భాషలు హిందీ కంటె కూడ ప్రాచీనమైనవి, పరిపుష్టమైనవి. కనుక కళాశాలలో బోధనాభాషగా ప్రస్తుతమున్న ఇంగ్లీషును తొలగించి, ప్రాంతీయ భాషను ప్రవేశపెట్టడమే సరియైన పద్ధతి. మద్రాసు ప్రభుత్వం ఈ విషయమై ఇదివరకే ఒకనిర్ణయానికి వచ్చింది. కాని మద్రాసు విశ్వవిద్యాలయాధికారుల ప్రతిఘటనవలన తన నిర్ణయాన్ని అమలుపరచలేక పోతున్నది. కేరళ ప్రభుత్వం కూడా ఇదేవిధమైన నిర్ణయం చేసింది. మైసూరు, గుజరాతు, మహారాష్ట్రవంటి విశ్వవిద్యాలయాలు కళాశాల విద్య మాతృభాషలోనే జరగాలని తీర్మానించాయి.

ఈ వాస్తవ విషయాలను ప్రజాస్వామ్య భావాలను గమనించకుండా, రాజభాషా కమిషన్, కళాశాలలలో బోధనా భాషగా దేశమంతటా హిందీని ప్రవేశపెట్టాలని సూచించడం పూర్తిగా అనుచితం. ఆంధ్ర, మద్రాసు, మైసూరు ముఖ్యమంత్రులు ఈ విషయమై రాజభాషా కమిటీ సూచనకు భిన్నంగా ప్రాంతీయ భాషలలోనే కళాశాల విద్య బోధించబడాలని అభిప్రాయపడటం సముచితంగా ఉంది. కాని ఈ విషయమై వారు తమ అధికార ప్రకటనలో వెలువరించక పోవటంమాత్రం సరికాదు.

ఈ సమస్యపై ఆంధ్ర ప్రభుత్వంపైన ఒక ప్రత్యేక బాధ్యత ఉంది. మద్రాసు, కేరళ ప్రభుత్వాలు, మైసూరు విశ్వవిద్యాలయం ప్రాంతీయ భాషను కళాశాల దశలో బోధనాభాషగా ఉండాలని ఇదివరకే ఆమోదించాయి. కాని ఆంధ్ర ప్రభుత్వం, ఆంధ్రలోని విశ్వవిద్యాలయాలు ఈ విషయమై ఎట్టి నిర్ణయం చేయలేదు. పైపెచ్చు విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషే ఇకముందు కూడా బోధనాభాషగా ఉండాలని ఆంధ్ర విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు, పెక్కుసార్లుతమఅభిప్రాయంగా చెప్పారు. మహాబలిపురంసమావేశం అనంతరం శ్రీ సంజీవరెడ్డిగారు ప్రసంగిస్తూ కళాశాల దశలో ఏది బోధనాభాషగా ఉండాలన్న విషయం, స్థానిక పరిస్థితులనుబట్టి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించుకుంటాయన్నారు. ఆంధ్ర మంత్రివర్గం ఇట్టి అనిశ్చిత వైఖరిని విడనాడాలి. మద్రాసు, కేరళ ప్రభుత్వాలవలెనే, కళాశాల దశలో మాతృభాషను బోధనా భాషగా చేయడానికి నిర్ణయించాలి. ఆ నిర్ణయాన్ని అమలు జరపటానికి బాధ్యత కూడా తీసుకోవాలి.

భారతదేశం స్వాతంత్ర్యం పొంది పది సంవత్సరాలైనా ఇప్పటికీ మన అధికార భాష ఇంగ్లీషుగానే ఉండటం జాతి గౌరవానికే భంగకరం. ఇట్టి పరిస్థితులలో, 1965 తర్వాత కూడా మరి కొంత కాలం, హిందీతోపాటు ఇంగ్లీషును కూడా అధికార భాషగా కొనసాగించాలని ముగ్గురు ముఖ్యమంత్రులు సూచించటం ఏవిధంగానూ సమర్థనీయం కాదు.

భాషా సమస్యపై దేశమంతటా, ముఖ్యంగా దక్షిణ రాష్ట్రాలలో ఇంతటి వివాదాలు జరగటానికి, ముఖ్యకారణం, భారతదేశ మంతటా విద్యాబోధన హిందీలో జరగాలని రాజభాషా కమిషన్ చేసిన సూచనే. ఈసూచనహిందీదురభిమానానికి చిహ్నంగా వుంది. కనుక భారత ప్రభుత్వం రాజభాషా కమిషన్ చేసిన యీ సూచనను నిరాకరించి, కళాశాలల్లో విద్యాబోధన ఆయా ప్రాంతీయ భాషలలో జరిగే అవకాశం కల్పించాలి. కేంద్రప్రభుత్వం అట్టి వైఖరిని అవలంబించిననాడు హిందీని రాజభాషగా అసలే ప్రవేశపెట్టరాదని, లేక చాలకాలం వాయిదా వేయాలని దేశంలో జరుగుతున్న ఆందోళన కొంత తగ్గగలదు.

శాంతియుత సహజీవనం సంభవమనిసోకర్నో

జకార్తా, జనవరి 1

పశ్చిమరాజ్యాలూ, కమ్యూనిస్టు దేశాలూ శాంతియుత సహజీవనం సాగించడం సాధ్యమే అని ఇండొనీషియా అధ్యక్షుడు డాక్టరు సోకర్నో ఈరోజ అన్నారు. "అయితే వలసదోపిడీ విధానానికీ, పీడితప్రజలకూ మధ్య శాంతియుత సహజీవనం మాత్రం అసంభవం" అని అన్నారు.

అధ్యక్షుని భవనంలో నేడు కొత్త సంవత్సరాది సభజరిగింది. విదేశాల రాయబారులూ, ఇండొనేషియా ప్రముఖులూ చాలమంది ఈ సభకు వచ్చారు. ఈ సభలో సోకర్నో ఇంకా ఇలా అన్నారు:

ఇండొనేషియా 1957 ఒక దృఢ నిర్ణయం చేసుకున్న సంవత్సరం. కొత్త సంవత్సరంలో ఆ నిర్ణయం పూర్తిగా అమలు జరుగుతుంది.

స్వతంత్ర ఇండొనేషియా రిపబ్లిక్ ఏర్పడి పన్నెండేళ్లు గడిచాయి. స్వాతంత్ర్య పథంలో వెనుకంజ వేయడం అనేది 1957 లో కూడా జరగలేదు.

విశ్వశాంతికోసం ప్రపంచం సాగిస్తూన్న కృషి 1958 లో తప్పకుండా ఫలిస్తుందనే ఆశిస్తున్నాను.

ఇండొనేషియా విధానాలను గురించి ప్రస్తావిస్తూ, అది క్రియాత్మకమైన స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరిస్తున్నదన్నారు.

ప్రపంచంలోని రాజ్యకూటములలో దేని రాజకీయ వ్యవస్థనుగాని, ఆర్థిక వ్యవస్థనుగాని అనుకరించే ఉద్దేశం ఇండొనేషియాకు లేదన్నారు.

సోకర్నో చాల ఆరోగ్యంగానూ, ఉత్సాహంతోనూ ఉన్నారు.

ముంద్రా వ్యవహారాల్లో బ్రిటిష్ బ్యాంకుల పాత్ర

కొత్తగా వెల్లడవుతున్న విషయాలు

న్యూఢిల్లీ, జనవరి 1

ముంద్రా కంపెనీల వ్యవహారాలను గురించి ఇపుడు జరుగుతున్న విచారణల ఫలితంగా, ఆశ్చర్యం గొలిపే అనేక విషయాలు, ముఖ్యంగా బ్రిటిష్ బ్యాంకుల పాత్రను గురించి, బయటపడవచ్చునని వూహిస్తున్నారు.

శ్రీ హరిదాస్ ముంద్రా అధ్యక్షతన గల బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్‌కు ఇటీవల ఒక రిసీవరును నియమించారు. ఈ కార్పొరేషన్ డైరక్టర్లు, తమ కంపెనీ ఆస్తులనుగురించి తప్పుడు సమాచారం ఇచ్చారన్న అనుమానమే రిసీవర్ నియామకానికి దారితీసిందంటున్నారు. కొంతమంది ప్రముఖ బ్రిటిష్ వ్యాపారస్తులకు ఈ వ్యవహారంలో పాత్రవుందటకూడా.

అస్సాంలో ముంద్రాగ్రూపుకు చెందిన బ్రహ్మపుత్రా టీ కంపెనీ, ఒక బ్రిటిష్ బ్యాంకునుంచి 41 లక్షల రూపాయల రుణం తీసుకున్నది. 1957 లో ఈ కంపెనీ చిక్కులలో ఇరుక్కున్నప్పుడు బ్రిటిష్ బ్యాంకు మళ్ళీ 5 లక్షల రూపాయలు ఇచ్చిందట.

శ్రీ ముంద్రా గతాన్ని గురించి విచారించగా, ఆయన ఇదివరలో బికనీర్ మహారాజాతరఫున పనిచేసినట్లుగా తెలియవచ్చింది. మహారాజా తరఫున ఆయన బొంబాయి మార్కెట్టులో కొన్ని ఆర్థిక లావాదేవీలుకూడా నడిపాడట. సంస్థానాధీశులతరఫునఆయన చాలసార్లు యూరప్ వెళ్ళి వచ్చాడట కూడా. వీరి ఆస్తులను బ్రిటిష్ బ్యాంకులలో డిపాజిట్ చేయడంలో శ్రీ ముంద్రా గట్టిపాత్ర వహించారు.

ఐదేళ్ళక్రితం వ్యాపార ప్రపంచంలో ముఖ్యంగా స్టాక్ ఎక్స్ఛేంజీలో శ్రీ ముంద్రా కార్యకలాపాలు ప్రముఖంగా కనబడసాగాయి. ఆ సమయంలోనే మనదేశంలోని విదేశకంపెనీలు భారతీయ సిబ్బందిని హెచ్చుగా నియమించాలని, ప్రభుత్వం ఒత్తిడి చేయనారంభించింది.

ముంద్రా కొనుగోలు చేసిన కంపెనీలలో అధికభాగం బ్రిటిష్‌వారివే నన్నవిషయం గుర్తించదగినది. ఇదిఎలా సాధ్యమయిందో విచారించవలసివుంది. ఒక కంపెనీని కొన్న తర్వాత, దాని [illegible] వాటాలను ఒక విదేశ బ్యాంకుకుతాకట్టుపెట్టి, డబ్బుతీసుకుని మరొక కంపెనీ కొనేవాడని అంటున్నారు. ఈ వాటాలలో చాలాభాగం దగా అని కూడా ఇపుడు తెలుస్తున్నది. ఈ విధంగా ఒక కంపెనీ వాటాలను మరొక కంపెనీకి తాకట్టు పెట్టడంలో బ్రిటిష్ బ్యాంకులకు పెద్ద పాత్ర వుందని తెలుస్తోంది.

ఈ వ్యవహారంలో రిజర్వు బ్యాంకువారు జోక్యం చేసుకున్న పిమ్మట, ప్రభుత్వబ్యాంకు గట్టిచర్యలు తీసుకున్నట్లు తెలుస్తున్నది ముంద్రాకంపెనీలవారు అపుడుహడావిడిగావాటాలు కొనడం అమ్మడం సాగించారు. అపుడు జీవితభీమా కార్పొరేషన్ ముందుకువచ్చి ముంద్రాను ఆదుకున్నది

ఇపుడు ఒక ఆర్డినెన్సు ద్వారా ముంద్రా కంపెనీలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, ఒక కంపెనీనుంచి మరొక కంపెనీకి పెట్టుబడి బదలాయింపును నిషేధించాలని ఒక ప్రముఖ ఆర్థిక నిపుణుడు అభిప్రాయం వెలిబుచ్చారు. [illegible] పై ప్రభుత్వం తీసుకున్న చర్యలను మరికొందరు సూచిస్తున్నారు

(ఐ పి ఏ)

ప్రజాస్వామిక శక్తుల ఐక్య సంఘటన

అవసరమని శ్రీ అజయ్‌ఘోష్ వివరణ

బొంబాయి, జనవరి 1

భారతదేశంలో ప్రజాస్వామిక శక్తులన్నింటితో కూడిన ఐక్యసంఘటనను నిర్మించే విషయం గురించి ఏప్రిల్‌లో అమృతసర్ జరుగబోతున్న కమ్యూనిస్టుపార్టీ ప్రత్యేక మహాసభలో చర్చించగలమని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ్‌ఘోష్ నిన్న ఇక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో వెల్లడించారు.

దేశంలోగల కరుడుగట్టిన అభివృద్ధి నిరోధక శక్తులను వేరుచేసి, రెండో ప్రణాళికలోని ప్రగతిశీల అంశాలను పదిలపర్చి, జాతీయ స్వాతంత్ర్యాన్ని పటుతర మొనర్చేందుకు అలాంటి ఐక్య సంఘటన అవసరమున్నదని ఆయన వివరించారు.

అమృతసర్ మహాసభలో జాతీయ అంతర్జాతీయ పరిస్థితులలో వచ్చిన పరిణామాలను చర్చించి, భారత కమ్యూనిస్టుపార్టీ అనుసరించ వలసిన కార్య విధానాలను రూపొందిస్తామని శ్రీ అజయఘోష్ చెప్పారు.

సోవియట్ యూనియన్ అంతరిక్షంలోకి రెండు స్పుత్నిక్‌లను ఎగురవేయగల్గిందంటే, సాంకేతిక రంగంలో ఆ దేశం ఎంతటి మహత్తర అభివృద్ధిని సాధించిందో తేటతెల్లమవుతోంది. కొన్ని సామ్రాజ్యవాద దేశాలు సాగించే యుద్ధప్రలాపాలు ఇప్పుడు కట్టుడిపోయాయి. స్పుత్నిక్ సాధించిన గొప్ప విజయం ఇది.

ఆసియా, ఆఫ్రికా దేశాల ప్రజలు వలసవిధానపు అవశేషాలను తుడిచిపెట్టడానికి దీక్షబూనారని సిరియా ఇండొనేషియా దేశాలలో సంభవించిన పరిణామాలు, కైరోలో జరుగుతున్న అనధికార బాండుంగ్ మహాసభ స్పష్టం చేస్తున్నాయి.

దేశంలో అభ్యుదయకర శక్తులు

మన దేశంలో గత సంవత్సరం జరిగిన జనరల్ ఎన్నికలలో ఒక విషయం స్పష్టమైంది. అభ్యుదయకర శక్తులు అంతకంతకూ బలవత్తరమవుతున్నాయని తేలిపోయింది. దానితో, దేశంలోగల కరుడుగట్టిన అభివృద్ధి నిరోధకులు [illegible] హడలిపోయారు. పాలక పక్షమైన కాంగ్రెసులో ఈ అభివృద్ధి నిరోధకులకు మిత్రులు, అనుచరులు వున్నారు. వారి ద్వారా తమ విధానాలను అమలు జరిపించాలని చూస్తున్న ఈ అభివృద్ధి నిరోధకులు, ప్రణాళిక నిర్వహణలో ఏర్పడిన ఇబ్బందులను అవకాశంగా తీసుకోవాలని చూస్తున్నారు. విదేశీ ఆర్థిక సహాయంసంపాదించే పేరుతో, అభ్యుదయకరమైన భారత వైదేశిక నీతిని మార్పించాలని ప్రయత్నిస్తున్నారని శ్రీ ఘోష్ తెలిపారు.

కేరళలో కమ్యూనిస్టుప్రభుత్వాన్ని అపఖ్యాతిపాలుచేసి, కూలద్రోయాలని కొందరు కుట్ర పన్నుతున్నారు. కొంతమంది కేంద్ర మంత్రులు కూడా తమ బాధ్యతలను విస్మరించి, సంప్రదాయ విరుద్ధంగా కేరళ ప్రభుత్వాన్ని విమర్శించటము శోచనీయమని ఆయన అన్నారు.

సంయుక్త మహారాష్ట్ర, మహాగుజరాత్ సమస్యలుకూడా అమృతసర్ మహాసభలో చర్చకు రాగలవన్నారు.

ప్రధానికి వినతి

మహారాష్ట్ర ప్రజలు, గుజరాతీయులు గత ఎన్నికలలో భాషా ప్రయుక్త రాష్ట్రాల సమస్యపై తీర్పు ఇచ్చారు. అయినా కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకో నిరాకరిస్తున్నది. ప్రజల వాంఛను గుర్తించి, వారి తీర్పును మన్నించి సంయుక్త మహారాష్ట్ర, మహాగుజరాత్ రాష్ట్రాలను స్థాపించటానికి అంగీకరించాలని ప్రధాని నెహ్రూగారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. భారతదేశ ఐక్యతకు ప్రజాస్వామ్యాభివృద్ధికి ఈ చర్య దోహదకారి కాగలదని శ్రీ ఘోష్ విశదం చేశారు.

పత్రికా విలేఖరులు చేసిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ అజయ్ ఘోష్ ఇలా చెప్పారు.

శాంతియుతంగా సోషలిస్టు పరివర్తనను సాధించటమే భారత కమ్యూనిస్టుపార్టీ ధ్యేయం. కేంద్రంలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా దేశంలో ప్రతిపక్షాలకు స్వేచ్ఛ వుంటుంది. రాజ్యాంగ పద్ధతులలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని గద్దెదింపటానికి అవకాశం వుంటుందని ఆయన చెప్పారు.

తమిళంలో మద్రాసు ఇంజనీరు ప్రసంగం

అమరావతి ప్రాజెక్టు ప్రారంభోత్సవ సమయంలో

కోయంబత్తూర్, జనవరి 1

అమరావతి ప్రాజెక్టు ప్రారంభోత్సవ సమయంలో, మద్రాసు చీఫ్ ఇంజనీరు శ్రీ యం. ఆనందరావుగారు తమిళంలో ప్రసంగంచేసి సభికులనందరినీ ఆశ్చర్యపరిచారు.

ఆనందరావుగారు కన్నడిగులు. వారు ఆంగ్లంలో మొదట తమ ఉపన్యాసం వ్రాసి, దానిని తమిళంలోకి తర్జుమా చేయించారు. కాని తమిళాక్షరాలు ధారాళంగా చదవటం అలవాటు లేనందువల్ల, తమిళ ఉపన్యాసాన్ని కన్నడలిపిలో తిరిగి వ్రాయించుకొని శ్రీ ఆనందరావుగారు ప్రారంభోత్సవ సమయంలో చదివారు. తమిళ రైతాంగానికి ఎంతో ఉపకారం కలిగించే అమరావతి ప్రాజెక్టు వివరాలను అందరికీ అర్థమయ్యే తమిళభాషలో వినిపించాలనే పట్టుదలతో వారింతగా శ్రమపడ్డారు.

శ్రీ ఆనందరావుగారి కృషికి మద్రాసు మంత్రి సుబ్రహ్మణ్యం హర్షం ప్రకటించారు. మద్రాసు ఇంజనీర్లు తమ ఉపన్యాసాలను ఇంగ్లీషులో గాక, ప్రాంతీయ భాషలలో చదవటం ఇదే మొదటిసారి. నిన్న ఉత్సవ కార్యక్రమం అంతా తమిళంలోనే జరిగింది.

(ఇటీవల విజయవాడవద్ద కృష్ణాబారేజి ప్రారంభోత్సవం సమయంలో ఇంజనీర్లు తమ ప్రసంగాలను ఇంగ్లీషులో చదివిన ఫలితంగా ప్రజల కెవ్వరికీ బోధపడని సంగతి పాఠకులకు విదితమే-సం.)

ఎర్నాకుళం, జనవరి 2

రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ కేరళలో తన పర్యటనను పూర్తిచేసుకొని, ఈరోజ ఉదయం విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

విద్యార్థులకు రాష్ట్రపతి హితవు

ఉత్కళ యూనివర్శిటీ భవనాలకు శంకుస్థాపన

భువనేశ్వర్, జనవరి 1

ఉత్కళ యూనివర్శిటీ నూతన భవనాలకు భువనేశ్వర్‌వద్ద రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ నేడు శంకుస్థాపన చేశారు. అధునిక శాస్త్రవిజ్ఞానాన్ని ఉత్కళ యూనివర్శిటీ వెదజల్లగలదని రాష్ట్రపతి ఆశాభావం వెలిబుచ్చారు.

విద్యార్థులను గురించి ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చదువులో తగినంత శ్రద్ధ వహించడంలేదన్నారు. వారు ఇతర వ్యాపకాలలో పడిపోతున్నారు. విద్యార్థులు చదువుకే ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇవ్వాలని మన చరిత్ర, సంప్రదాయాలు తెలియజేస్తున్నాయి. పెక్కు అవకాశాలు, బాధ్యతలు తమ ముందున్నవని, విద్యార్థులు తెలుసుకోవాలి. తమ జీవితకాలాన్ని గడిపివేసిన పాతనాయకత్వస్థానాన్ని విద్యార్థులు స్వీకరించవలసివస్తుందని రాష్ట్రపతి వివరించారు.

కటక్‌లో ఒక బహిరంగ సభలో రాష్ట్రపతి ప్రసంగిస్తూ, వర్షాభావం వల్ల కష్టపడుతున్న ఒరిస్సా ప్రజలకు సాధ్యమైనంత సహాయం చేయగలమని చెప్పారు.

ఒరిస్సాలోనేగాక, ఇతర రాష్ట్రాలలోకూడా వర్షాభావపరిస్థితులున్నవి. ఇండియాలాంటి పెద్ద దేశంలో ఎక్కడో ఒకచోట అవాంతరాలు సంభవిస్తూ వుండటం సహజం. అయితే పెద్ద సంక్షోభం వచ్చినపుడు, దానిని గుర్తించక తప్పదు. ఒరిస్సాలో ఆహార పరిస్థితి క్షీణించింది. మీకు సాధ్యమైనంత సహాయం చెయ్యగలమని హామీ ఇస్తున్నాను అని రాష్ట్రపతి చెప్పారు.

స్వాతంత్ర్య పోరాటం నుంచి ప్రజలు ఉత్తేజం పొందాలని రాష్ట్రపతి ఉద్బోధించారు. అప్పుడు ఎన్ని కష్టాల వచ్చినప్పటికీ, ప్రజలు, దేశ విముక్తి పోరాటాన్ని కొనసాగించారు. దేశ పునర్నిర్మాణంలో కూడా ప్రజలు అదే విధమైన భావాన్ని ప్రదర్శించాలి అని డాక్టర్ రాజేంద్రప్రసాద్ చెప్పారు.

అన్నిరాష్ట్రాలకు సమాన ప్రాతి [illegible] కేంద్రప్రభుత్వవిధానమని చెబుతూ, ప్రతి ప్రాంతాన్ని తమదిగానే ప్రజలు భావించాలన్నారు. ప్రభుత్వమూ ప్రజలు కలిసి కట్టుగా పనిచేస్తే ఏ సమస్యా అపరిష్కృతంగా నిలిచిపోదన్నారు.

గత పదేళ్లలో భారతదేశం సాధించిన పురోభివృద్ధిని సమీక్షిస్తూ రాష్ట్రపతి ఇలా అన్నారు:

"ప్రపంచ రాజ్యాలలో మనకిపుడు గొప్ప పేరు ప్రతిష్టలున్నవి. అహింసలో, గాంధీజీ సిద్ధాంతాలలో మనకున్న విశ్వాసం, ప్రపంచం యొక్క గౌరవాన్ని సముపార్జించాయి. జాతీయ పునర్నిర్మాణంలో మనం పురోగమనం సాధించాం. దేశ విభజన పట్ల ఉత్పన్నమైన సమస్యలను కూడా మనం జయప్రదంగా పరిష్కరించాం. దేశంలో రహదార్ల అభివృద్ధిపట్ల మనం శ్రద్ధ వహిస్తున్నాం. కొత్త రైల్వేలైన్ల రోడ్ల నిర్మాణంలో గణనీయమయిన అభివృద్ధి సాధించాం. గత 50 ఏళ్లలో ఎన్ని మైళ్ళ రోడ్లను నిర్మించామో, ఈ 10 ఏళ్లలో అన్ని మైళ్ల రోడ్లను నిర్మించాం.

"అలాగే, గ్రామస్థాయిలో సాముదాయక అభివృద్ధి ప్రాజెక్టులు, జాతీయ విస్తరణ పథకాల క్రింద, ప్రయోజనకరమైన పని చాలా జరుగుతున్నది. వీటన్నింటివల్ల ఇంకా ఫలితాలు పూర్తిగా సమకూరలేదు. కాబట్టి,వీటిప్రాముఖ్యాన్ని మనం గుర్తించకపోవచ్చు. కాని అన్ని రంగాలలో మనం పురోగమిస్తున్నామనే విషయాన్ని విస్మరించరాదు."

భాషా సమస్యపై రాజాజీ దృక్పథం

జగ్జీవన్‌రామ్ విమర్శ

భెట్టియా, జనవరి 1

"రాజగోపాలాచారి, సి. పి. రామస్వామి అయ్యర్‌లు వయోవృద్ధులు. వారంటే నాకు గౌరవంవుంది. అయితే హిందీకి బదులు చాలాకాలంపాటు ఇంగ్లీషునే వుంచాలని వారు కోరడంలో సరియైన దృక్పథం ప్రదర్శించడంలేదని నేను భావిస్తున్నాను" అని కేంద్ర రైల్వేమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ ఇక్కడ పేర్కొన్నారు.

"వారు ఉద్యోగాల విషయం ఆలోచిస్తున్నట్లయితే, జనాభా ప్రాతిపదికపై వాటిని రిజర్వు చేయవచ్చు. ఇంకా 10 శాతం హెచ్చుగాకూడా ఇవ్వవచ్చు. కానిహిందీకి అవరోధాలు పెట్టరాదు" అని ఆయన అన్నారు.

ప్రపంచ వ్యాపిత సమిష్టి భద్రతా వ్యవస్థ

అవసరమని న్యూజీలాండ్ ప్రధాని నాష్ ప్రకటన

వెలింగ్టన్, జనవరి 1

అగ్రరాజ్యాలు పరస్పరవిశ్వాసాన్ని పెంపొందించుకొని, నిరాయుధీకరణ సమస్య పట్ల నిర్మాణాత్మక వైఖరిని అవలంబించాలని న్యూజిలాండ్ ప్రధానీ, విదేశాంగ మంత్రి అయిన వాల్టర్ నాష్ నేడిక్కడ ఒక ప్రసంగంలో అన్నారు. ప్రపంచ వ్యాపిత సమిష్టి భద్రతా వ్యవస్థ అవసరమని నొక్కి చెప్పారు.

నాష్ న్యూజీలాండ్ లేబరుపార్టీ నాయకుడు. నవంబరు 30 న జరిగిన ఎన్నికల్లో ఆపార్టీకి మెజారిటీలభించిన ఫలితంగా ఈయన మంత్రివర్గం ఏర్పడింది. ఆయన ఈరోజ తన ప్రభుత్వపు విదేశాంగ విధానాన్ని తొలిసారిగా వివరిస్తూ ప్రసంగించాడు.

సోవియట్ యుద్ధాన్ని కోరుతున్నదని తాను అనుకోవడం లేదన్నారు. అలాగే అమెరికా కూడా యుద్ధాన్ని వాంఛిస్తున్నదని తాను అనుకోవడం లేదన్నారు.

"మనం ఒక విచిత్ర పరిస్థితిలో ఉన్నాము. అందరూ శాంతినే అభిలషిస్తున్నారు. అయితే అగ్రరాజ్య నాయకుల చర్యలూ, వారిప్రకటనలూ పరస్పరం అపనమ్మకాలను పెంచుతుంటూపోయి, ఈ శాంతిసాధనకుగల అవకాశాలను నాశనం చేస్తున్నాయి" అని ఆయన అన్నారు.

ప్రపంచ వ్యాపిత సమిష్టి భద్రతా వ్యవస్థా, దానితోపాటు నిరాయుధీకరణ ఒడంబడికా ఉత్తమమయినవని నాష్ పేర్కొన్నారు. అవి లేనిలోటును స్థానిక కూటములు తీర్చజాలవన్నారు.

"ఆయా కూటములు వాటి సభ్యుల స్వాతంత్ర్యాన్ని సుస్థిరతను నిలబెట్టడంలో ముఖ్యమయిన పాత్రను నిర్వహిస్తాయి. కాని వాటి ఫలితాలు కొద్ది దేశాలకు మాత్రమే పరిమితం. కొన్ని ముఖ్యమయిన దేశాలు, ముఖ్యంగా ఆసియాలోని దేశాలు, ఈ కూటములకు వ్యతిరేకం" అని ఆయన అన్నారు.

ఆస్ట్రేలియా - న్యూజీలాండ్ - అమెరికా సైనిక ఒప్పందం, ఆగ్నేయాసియా కూటమి ఒప్పందం, మలయా రక్షణ ఒప్పందంకింద న్యూజీలాండ్ స్వీకరించిన బాధ్యతలను తన ప్రభుత్వం పూర్తిగా పాటిస్తుందన్నారు.

కాశ్మీర్ ప్రధాని సంవత్సరాది సందేశం

శ్రీనగర్, జనవరి 1

కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహమ్మద్ నూతన సంవత్సరాది సందేశమిస్తూ, గత ఏడాదిలో సామ్రాజ్యవాదశక్తులు భద్రతా సమితిలో కాశ్మీర్‌సమస్యను గందరగోళం చేయడానికి ప్రయత్నించాయని చెప్పారు. దీనితోపాటు పాకిస్తాన్ ఏజంట్లు కాశ్మీర్ భద్రతను విచ్ఛిన్నం చేయడానికై ప్రేలుడు కార్యక్రమాలు సాగించారన్నారు.

ఈ కుట్రలను ధైర్యంతో ఎదుర్కొన్నందుకు కాశ్మీర్ ప్రజలను బక్షీ గులాం మహమ్మద్ అభినందించారు. కాశ్మీర్‌గురించి భద్రతా సమితిలో శ్రీ వి. కె కృష్ణమీనన్ శక్తివంతంగా వాదించినందుకు సంతృప్తి ప్రకటించారు.

సోషలిస్టుసమాజమే జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు లక్ష్యం:

మధురై మహాసభకు కార్యదర్శి నివేదిక

మధురై, జనవరి 2

భారతదేశం చేపట్టిన సోషలిస్టు సమాజస్థాపన లక్ష్యాన్ని ప్రధానంగా దృష్టిలోవుంచుకొని, అఖిల భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు వ్యవహరిస్తుందని అ. భా. జా. ట్రే. యూ. కాంగ్రెసు మహాసభకు ప్రధాన కార్యదర్శి సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు.

ప్రధాన కార్యదర్శి నివేదికను ఈరోజ సాయంకాలం సమావేశంలో ప్రతిపాదించారు. ఈ నివేదికలోని ప్రధానాంశాలు ఇవి:

దేశంలో త్వరితగతిని సంభవిస్తున్న సామాజిక, ఆర్థిక పరిణామాలను గుర్తించి, ఈ మార్పులు తీసుకురావటంలో కార్మికులు తమవంతుకర్తవ్యం పూర్తి చేయటానికి వీలుగా జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు కార్మిక విద్యాభ్యాస కార్యక్రమం రూపొందించింది.

రెండో పంచవర్ష ప్రణాళిక జయప్రదం కావటానికి పారిశ్రామిక శాంతి ఎంతేని అవసరం. పారిశ్రామిక రంగంలో క్రమశిక్షణా రాహిత్యం పెచ్చుపెరిగే సూచనలు కానవస్తున్నాయి. దానిని నివారించాలి. కార్మికులు హింసాపద్ధతులు చేపట్టితే దానిని ఖండించాలి. అయితే పారిశ్రామిక అశాంతికి గల మూలకారణాలను తొలగించటం చాలా ముఖ్యం అన్న విషయం గుర్తించాలి

ప్రభుత్వం కార్మిక శాసనాలు చేసినంత మాత్రాన సరిపోదు. వాటిని కట్టుదిట్టంగా అమలు జరిపించవలసిన బాధ్యతకూడా ప్రభుత్వానిదే.

కార్మిక శాసనాలను, వేతన నిర్ణాయక సంఘ సిఫారసులను అమలు జరపకుండా తప్పించుకొనేందుకు యజమానులు కొత్తఎత్తులు ఎత్తుతున్నారు. ఈ ఎత్తుగడలను కొనసాగనివ్వటానికి వీల్లేదు.

ధరల పెరుగుదలకు మూలం

దేశంలో జీవితావసర ధరల పెరుగుదలకు ప్రధాన కారణం వరదలూ, వర్షాభావం వంటి ప్రకృతి ఉపద్రవాలు కాదు. ఉత్పత్తిదారులు తమ సరుకులను బిగపట్టినందువల్లే ధరలు పెరిగాయి.

గతకొలది సంవత్సరాలలో యజమానులు అంతకంతకు అధికాధిక లాభాలు ఆర్జిస్తున్నారు. అయినావారు కార్మికుల జీతాలు పెంచటానికి నిరాకరిస్తున్నారు. కేంద్రప్రభుత్వం కార్మికోద్యమం కోర్కెను గుర్తించి, కాఫీ పంచదార మొన్నగు అనేక పరిశ్రమలకు వేతన నిర్ణాయక సంఘాలను నియమించటం ముదావహం.

కాఫీ, టీ, రబ్బరు తోటలలోని పరిస్థితులను పరిశీలించిన తోటల దర్యాప్తుసంఘం సిఫారసులలో ఎక్కువ భాగాన్ని కేంద్రప్రభుత్వం తిరస్కరించటం శోచనీయమని ఈ నివేదికలో విమర్శించారు

రెండో ప్రణాళికకు అవసరమైన ఆర్థిక వనరులను సంపాదించేందుకూ, మద్యపాన నిషేధాన్ని సడలించాలని కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈచర్య కార్మికులకు హానికరమని ఈ నివేదికలో చెప్పారు.

కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం ట్రేడ్‌యూనియన్ హక్కులను ఉల్లంఘిస్తున్నదని ఇందులో ఆరోపించారు.

భారతదేశం మొత్తంమీద వివిధ ట్రేడ్‌యూనియన్‌లలో 22 లక్షలమంది కార్మికులు సంఘటితమైవున్నారనీ, వారిలో 13 లక్షలమంది జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ సభ్యులనీ ఈ నివేదికలో పేర్కొన్నారు. గత సంవత్సరంకన్నా ఈ సంవత్సరం జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ సభ్యత్వం లక్షవరకు తగ్గిపోయింది.

సోషలిస్టుదేశాల సౌహార్ద ప్రతినిధుల సందేశాలు

అఖిలభారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు మహాసభకు సౌహార్ద ప్రతినిధులుగా హాజరయిన సోవియట్ యూనియన్, చైనా మున్నగు సోషలిస్టు దేశాల కార్మిక నాయకులు తమ శుభాకాంక్షలు తెల్పుతూ సందేశాలు ఇచ్చారు.

ఇండొనేషియా సైనిక ప్రతినిధులు

రష్యా, చైనాలకు వెళ్ళక పోవచ్చునట

జకార్తా, డిసెంబరు 31

ఆయుధాల కొనుగోలు నిమిత్తం ఈ వారం విదేశాలకు వెళ్ళనున్న ఇండొనేషియా సైనిక ప్రతినిధులు సోవియట్ యూనియన్, చైనాలను సందర్శించకపోవచ్చునని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

సైనిక ప్రతినిధులు బ్రిటన్‌కు వెళ్ళతారనికూడా తాను అనుకోవడం లేదన్నారు. అయితే వారు ఏ యే దేశాలను సందర్శిస్తారో పేర్కొన నిరాకరించారు. పశ్చిమ, తూర్పు యూరపు రాజ్యాలలో ఆయుధాలు కొనుగోలు చేస్తారని చెప్పారు. ప్రభుత్వ సలహాల ప్రకారం తాము వెళ్ళినచోట ఆయుధాలు కొనుగోలు చేసేఅధికారం వారికివుంటుందన్నారు. ఆయుధాలు దొరికేచోటు తమకు కావాలనీ, అగ్రరాజ్యాలతో ప్రమేయం పెట్టుకొనే ఉద్దేశం లేదనీ చెప్పారు. పశ్చిమ రాజ్యాల ఆందోళన తమకు అనవసరమే నన్నారు. స్వతంత్ర విదేశాంగ విధానాన్ని తాము అనుసరిస్తున్నామని చెప్పారు.

లంక ప్రధాని కృతజ్ఞత

కొలంబో, జనవరి 1

వరదలవల్ల ఏర్పడినప్రమాదంనుండి గట్టెక్కించడానికై తమకు తోడ్పడిన విదేశ మిత్రులందరికీ లంక ప్రధాని బండార్ నాయకే నేడు కృతజ్ఞతలు తెలియజేశారు.

అన్ని ప్రాంతాలలోను వరదల స్థాయి తగ్గుముఖం పట్టినట్లు నేడిక్కడికి వార్తలందాయి.

అణ్వస్త్రాల పరీక్షలను వెంటనే ఆపాలన్న రష్యా ప్రతిపాదన

బ్రిటన్, అమెరికాలుకూడా ఆమోదించాలని ఆసియా - ఆఫ్రికా మహాసభ విజ్ఞప్తి

కైరో, జనవరి 1

అణ్వస్త్ర పాటవ పరీక్షలను వెంటనే ఆపడానికై రష్యా చేసిన ప్రతిపాదనను బ్రిటన్, అమెరికాలు బలపరచాలని ఆసియా - ఆఫ్రికా సౌహార్ద మహాసభ నేడు ఏకగ్రీవంగా కోరింది.

అణ్వస్త్ర పాటవ పరీక్షలు మానవ జాతికి మహోపద్రవంగా పరిణమించాయని హెచ్చరించింది. నిరాయుధీకరణకు తొలిచర్యగా ఈ పరీక్షలను వెంటనే బేషరతుగా ఆపివేయాలని కోరింది. అణ్వస్త్రాల ప్రయోగాన్ని నిషేధించేట్లు, నిల్వవున్న అస్త్రాలను నాశనం చేసేట్లు అన్నిప్రభుత్వాలపైన వత్తిడి తీసుకురావడానికి శాస్త్రవేత్తలందరూ అన్నివిధాలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేసింది.

ఈ మహాసభ నేటితో సమాప్తమైంది. నలభైదేశాలనుండి ప్రతినిధులు హాజరయ్యారు. వారం రోజులక్రితం మహాసభ ప్రారంభమైంది.

ప్రచ్ఛన్నయుద్ధం, పెద్ద ఎత్తున ఆయుధాల సేకరణ యుద్ధానికి దారి తీయగలవని తీర్మానంలో హెచ్చరించారు. సామ్రాజ్యవాదం, ఇతర దేశాల వ్యవహారాలలో విదేశీయుల జోక్యం, సైనిక, రాజకీయ ఒప్పందాలు, సైనిక సహాయం, దేశాల సార్వభౌమత్వాన్ని కాలరాసే సంధులు, సామ్రాజ్యవాదుల లాభం కోసం ఒక దేశ జాతీయ ఆర్థిక సంపదను దోపిడీ చేయడం, జాతీయ ప్రభుత్వాలను కూలద్రోయడానికి కుట్రలు, షరతులతో కూడిన ఆర్థిక సహాయం, ఇతరదేశాలలో విదేశీసైనిక స్థావరాలు, సైన్యాలను వుంచడాన్ని మహాసభ ఖండించింది.

అంతకుక్రితం ఉపసంఘ సమావేశంలో ఆమోదించిన తటస్థవిధానానికి బదులు పంచశీలను, బాండుంగ్ మహాసభ ఆమోదించిన దశ సూత్రాలను తీర్మానంలో ప్రస్తావించారు. అంతర్జాతీయ ఉద్రిక్తతను, ప్రచ్ఛన్న యుద్ధాన్ని అంతమొందించడానికి ఇవే ఉత్తమ సాధనాలు కాగలవన్నారు.

ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలోను స్వాతంత్ర్యంకోసం పోరాడుతున్న ప్రజలకు అన్నివిధాలాసహాయం చేయాలని, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ ప్రజల అభిప్రాయాన్ని సమీకరించాలని ఆసియా - ఆఫ్రికా వాసులను కోరారు.

మహాసభకు హాజరైన ప్రతినిధులను ఈజిప్ట్ అధ్యక్షుడు నాజర్ నేడు కలుసుకొంటారు.

ఎలాంటి షరతులు లేకుండా ఆసియా - ఆఫ్రికా దేశాలకు ఆర్థిక సహాయం అందిస్తామని నిన్నటిరోజు సోవియట్ చేసిన ప్రతిపాదన మహాసభకు మిక్కిలి ఆశ్చర్యం కలిగించింది.

అమెరికా, రష్యాలకు విజ్ఞప్తి

తమలో తమకున్న విభేదాలను తొలగించుకొని ప్రపంచ ఉద్రిక్తత తగ్గుదలకూ, శాంతిసాధనకూ దోహదం చేయవలసిందిగా ఆసియా - ఆఫ్రికా దేశాల మహాసభ నేడు తుది సమావేశంలో అమెరికా, సోవియట్‌కు ఒక విజ్ఞప్తి చేసింది.

“మీ రెండు దేశాలమధ్య సామరస్యమూ, సద్భావమూ నెలకొన్నట్లు కనబడితే, ప్రపంచ మంతటా నూతనోత్సాహమూ, ఆశా, వెల్లువకగలవు. కోటానుకోట్ల ప్రజల హృదయాలలో అది ప్రతిస్పందించగలదు” అని ఈ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

నిరాయుధీకరణ, శాంతియుత సహజీవనాలనుగురించి చర్చించేందుకు 1958 లో ప్రపంచప్రజల మహాసభ జరపాలన్న తీర్మానాన్ని పసిఫిక్ మహాసముద్రంలో అమెరికా జరుపదలచిన అణ్వాయుధ పరీక్షలను ఆపేందుకు ఆసియా ఆఫ్రికా దేశాలన్నీ 1958 మార్చి మొదటి తేదీని ఉమ్మడి చర్యలు తీసుకోవాలన్న తీర్మానాన్నీ మహాసభలో ఆమోదించారు.

రాజకీయ, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక, నిర్మాణ ఉపసంఘాలు చేసిన తీర్మానాలను మహాసభ ఆమోదించింది.

కేరళ రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి

శ్రీ కృష్ణమీనన్ చర్చలు

ఎర్నాకుళం, జనవరి 1

భారత రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ కేరళలోని రాజకీయ పరిస్థితిని గురించి కేరళప్రదేశ్ కాంగ్రెసు ముఖ్యులతో నేడు చర్చించారు.

ఇక్కడ జరుగుతున్న ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సభ్యుల, కాంగ్రెస్ శాసనసభ్యుల సంయుక్త సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

కేరళ కాంగ్రెసు వ్యవహారాలను చూడటానికని శ్రీ కృష్ణమీనన్‌ను కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నియమించిన విషయం పాఠకులకు విదితమే. ఆ హోదాతో ఆయన నేడు సమావేశంలో పాల్గొన్నారు.

ప్రజల్లో కోల్పోయిన విశ్వాసాన్ని తిరిగిసంపాదించుకొనేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు జనసామాన్యంలో పని చేయాలని శ్రీ మీనన్ సలహా యిచ్చారు.

సమావేశంలో కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కె.పి.మాధవన్ నాయర్ కూడా పాల్గొన్నారు.

రాజభాషగా హిందీతో పాటు ఇంగ్లీషు కూడా

ఆంధ్ర, మద్రాసు, మైసూరు ముఖ్య మంత్రుల అభిప్రాయం

మహాబలిపురం, జనవరి 1

భారతదేశానికి ఎప్పటికైనా హిందీ రాజభాషగా వుండవలసిందే. అయితే 1965 తరువాత కూడా కొంత కాలంపాటు హిందీని, ఇంగ్లీషునూ అధికార భాషలుగా ఉపయోగించాలని ఆంధ్ర, మద్రాసు, మైసూరు ముఖ్య మంత్రులు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

1965 నుండి భారతయూనియన్ అధికారభాషగా హిందీ వుండాలని రాజ్యాంగంలో నిర్దేశించబడింది.

రాజభాషా కమిషన్ నివేదిక వెలువడిన ఫలితంగా ఏర్పడిన పరిస్థితిని గురించి చర్చించి ఒక అభిప్రాయానికి రావడానికని ఆంధ్ర, మద్రాసు, మైసూరు ముఖ్యమంత్రులు నేడిక్కడ సమావేశమయ్యారు.

మూడురాష్ట్రాల ముఖ్య మంత్రులైన శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ కామరాజ్, శ్రీ నిజలింగప్పగార్లతో పాటు ఈ సమావేశంలో మద్రాసు విద్యా, ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, హోమ్ మంత్రి శ్రీ యమ్. భక్తవత్సలం, ఆంధ్ర విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు, మైసూర్ పబ్లిక్ వర్క్స్ శాఖామంత్రి శ్రీ వీరన్నగౌడ్‌గార్లు చర్చల్లో పాల్గొన్నారు.

ఈ సమావేశంలో అధికార భాషగా హిందీ స్థానాన్ని గురించేగాక, హైస్కూళ్ళలోనూ, యూనివర్శిటీలలోనూ హిందీకి వుండవలసిన స్థానాన్ని గురించి కూడా చర్చించారు.

1965 తరువాత హిందీని భారత యూనియన్ అధికారభాషగా చేసి ఇంగ్లీషుకు స్వస్తి చెప్పడం ఆచరణలో సాధ్యంకాని విషయమని ముఖ్య మంత్రులు విడుదలచేసిన సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

అందువలన 1965 తరువాత హిందీతో పాటు కొంతకాలం ఇంగ్లీషు కూడా అధికారభాషగా వుంటూనే వుండాలని తమ నిశ్చితాభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

హిందీ ఒక్కటే అధికార భాషగా ఎప్పటినుండి వుండాలన్న సమస్యను గురించి అందుకు సంబంధించిన అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు పరస్పరం సంప్రతింపులు జరుపుకొని అందరికీ సంతృప్తికరంగా వుండే ఒక నిర్ణయానికి రావాలనికూడా ఆంధ్ర, మద్రాసు మైసూరు ముఖ్య మంత్రులు తమ అభిప్రాయాన్ని తెలిపారు.

హైస్కూళ్లలో విద్యాదశలో హిందీని నిర్బంధం చేయాలా లేదా అన్న సమస్యపై ముగ్గురు ముఖ్యమంత్రులు ఏకాభిప్రాయానికి రాలేదని తెలుస్తోంది. అయితే విశ్వ విద్యాలయ దశలో కూడా ప్రాంతీయ భాషే బోధనా భాషగావుండాలన్న విషయాన్ని ముఖ్యమంత్రులు ఏకగ్రీవంగా అంగీకరించారు.

1965 నుండి హిందీతో పాటు ఇంగ్లీషుకూడా అధికార భాషగా వుండాలని తన ప్రతిపాదనగా మద్రాసు ప్రభుత్వం రాజభాషా సమస్యపై ఏర్పడిన పార్లమెంటరీ కమిటీకి తెలియజేసింది. ఈ సమస్యపై దక్షిణాదిరాష్ట్రాలన్నీ, సాధ్యమైతే ఒకే విధంగా వ్యవహరించడానికి గల అవకాశాలను చర్చించడానికి ఈసమావేశాన్ని మద్రాసుముఖ్యమంత్రిఏర్పాటు చేశారు. కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ తమ రాష్ట్ర వ్యవహారాలపై ఢిల్లీకి వెళ్ళవలసిన అవసరం కలిగినందున ఈ సమావేశంలో పాల్గొనలేక పోయారు.

సమావేశం అనంతరం ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ హైస్కూలు దశలో హిందీ భాషను నిర్బంధంచేసే విషయమూ, యూనివర్శిటీ దశలో ఏది బోధనా భాషగా వుండాలన్న సమస్యా, కేవలం ఆయా రాష్ట్రాలను సంబంధించిన విషయాలన్నారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తమ స్థానిక పరిస్థితులననుసరించి తమ విధానాలను నిర్ణయించుకొంటున్నాయనీ, మద్రాసు రాష్ట్రంలో హైస్కూళ్ళలో హిందీ ఐచ్ఛికంగానూ, ఆంధ్రలో నిర్బంధ భాషగానూ వుందన్నారు.

జవుళి పరిశ్రమలో సంక్షోభం

శ్రీ పాటిల్ హెచ్చరిక

బొంబాయి, జనవరి 1

జవుళిమిల్లు పరిశ్రమను ప్రస్తుత సంక్షోభంనుంచి తప్పించడానికి దానికి సంబంధించిన ప్రతివారూ సర్వశక్తులా కృషిచేయాలని, కేంద్ర విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడ హెచ్చరించారు.

15 వ అఖిల భారత జవుళి మిల్లు మహాసభను శ్రీ పాటిల్ ప్రారంభోత్సవంచేస్తూ, దేశ ఆర్థికాభివృద్ధి, బట్టల పరిశ్రమ అభివృద్ధితో ముడిపడి వుందన్నారు.

స్టాకులు పేరుకుపోవడంవల్ల ప్రస్తుతం ఏర్పడిన సంక్షోభానికి కారణాలేమిటో చెప్పడం కష్టం. బట్టల పరిశ్రమలో అంతా సవ్యంగా వుందని భావించిన తరుణంలోనే, పొరపాట్లు జరగడం, స్టాకులు పేరుకు పోవడం ఆందోళన కలిగిస్తూంది. ప్రథమపంచవర్ష ప్రణాళిక చాలవరకు జయప్రదమైనప్పటికీ, ముందు ఊహించినదానికీ ప్రణాళిక ఆఖరులో కనుపించిన ఆర్థిక పరిస్థితికీ చాలా తేడా వుంది అని శ్రీ పాటిల్ వివరించారు.

ద్వితీయ ప్రణాళికలో రెండేళ్ళు గడచిపోయాయి. అయినప్పటికీ ఆర్థిక పరిస్థితి మనం వాంఛించిన రీతిలో లేదు. ఇందుకు కారణాలేమిటో పరిశీలించాలి అని అన్నారు.

ధరల పెరుగుదలతోపాటు వేతనాలు పెరగడంలేదు

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు మహాసభలో శ్రీ వాసవదా ప్రసంగం

మధుర, జనవరి 1

“ధరలు పెరుగుతున్నాయి. కాని వాటితోపాటు వేతనాలు పెరగడం లేదు. ధరల పెరుగుదలను అరికట్టక పోతే కార్మికుల నిజమైన వేతనాలు తగ్గిపోగలవ”ని నేడిక్కడ భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు మహాసభలో అధ్యక్షోపన్యాస మిస్తూ శ్రీ యస్. ఆర్. వాసవదా అన్నారు.

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు తొమ్మిదవ మహాసభ నేడు సాయంత్రం సౌరాష్ట్ర హైస్కూలు ఆవరణలో ప్రారంభమైంది.

మహాసభకు దేశంలోని అన్ని రాష్ట్రాలనుండి దాదాపు రెండువేల మంది ప్రతినిధులు హాజరయ్యారు.

మహాసభకు శ్రీ యస్. ఆర్. వాసవదా అధ్యక్షత వహించారు.

ప్రణాళికా మంత్రి శ్రీ నందా మహాసభ ప్రారంభించారు.

మహాసభకు హాజరైన ముఖ్యులలో మాజీ కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కండుభాయి దేశాయి, కేంద్ర కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ ఆబిదలీ, అస్సామ్ కార్మికమంత్రి శ్రీ కె. పి. త్రిపాఠి, మధ్యప్రదేశ్ కార్మికమంత్రి వి. వి. ద్రావిడ్, బొంబాయి కార్మిక మంత్రి శ్రీ శాంతిలాల్ షా, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి ఆచార్య జుగల్‌కిషోర్, జి. డి. అంబేకర్, శ్రీ డి. కే. కుంతే వున్నారు.

చైనా, సోవియట్ యూనియన్, వియత్నాం, మలయాల నుండి విదేశ ప్రతినిధులూ, అంతర్జాతీయ కార్మిక సంఘ ప్రతినిధులూకూడా మహాసభ వేదికపై నేడు కూర్చున్నారు.

శ్రీ యస్. ఆర్. వాసవదా తన అధ్యక్షోపన్యాసంలో జాతీయోత్పత్తిని పెంచడానికి ప్రభుత్వం, కార్మికులు, యజమానులు కలిసి కృషిచేయాలని ఉద్బోధించారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో వేతనాలను పెంచాలన్న కార్మికుల కోర్కెను ప్రభుత్వం అంగీకరించినందుకు తన అభినందనాలను తెలియజేశారు. అయితే వేతనాలు పెరిగినంతమాత్రాన కార్మికుల సమస్యలన్నీ పరిష్కారం కాజాలవన్నారు.

ధరలు పెరుగుతున్నాయి. వాటితో పాటువేతనాలు పెరగడంలేదు. ధరల పెరుగుదలను అరికట్టక పోతే కార్మికుల నిజమైన వేతనాలు పడిపోతాయి. అందువలన తిండిగింజల ధరలూ, ఇతర వాడకం వస్తువుల ధరలూ పెరగకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలి. అయితే వ్యవసాయదారుల ప్రయోజనాలకూ, పరిశ్రమలకూ నష్టం కలగకుండా చూడాలి. ఉత్పత్తిని పెంచగలిగి నప్పుడే ఈ చర్యలను తీసుకోవడం సాధ్యపడుతుంది” అని శ్రీవాసవదా అన్నారు.

పంచవర్ష ప్రణాళికను గురించి శ్రీ వాసవదా ప్రస్తావించి భారతదేశం అభివృద్ధి చెందాలంటే, భారతీయులు ఆత్మగౌరవంతో జీవించాలంటే దేశం తన స్వయంశక్తిపై ఆధారపడేటట్లు చేయడం అవసరమన్నారు. అందువలన పంచవర్ష ప్రణాళికలను జయప్రదం చేయవలసిన బాధ్యత కార్మికులపై గలదన్నారు.

ఆంధ్ర కమ్యూనిస్టు ప్రత్యేక మహాసభ

(1 వ పేజీ తరువాయి)

జాతీయ విముక్తి పోరాటంలోను భారతవైద్య దళనాయకుడుగా క్షతగాత్రులకు సేవచేసి, శాంతిదూతగా ప్రపంచఖ్యాతి బడసిన డాక్టర్ మదన్ అటల్ అకాలమరణానికి ఈ మహాసభ సానుతాపం ప్రకటించింది.

ఈవేళ సాయంత్రం సమావేశంలో జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులను వివరిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ్ ఘోష్ ప్రసంగిస్తారు.

శ్రీ అజయఘోష్ నిన్న రాత్రి ఒంటిగంటకు హైద్రాబాద్‌నుండి ఇక్కడికి వచ్చారు.

రెండురోజులనుంచీ ఇక్కడ ప్రదేశ్ కమ్యూనిస్టుకమిటీ సమావేశాలు జరిగాయి.

మహాసభలో చర్చించవలసిన ఎజెండాను గురించీ, ప్రవేశపెట్టవలసిన డాక్యుమెంట్లు, తీర్మానాలను గురించీ ప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ ఈ రెండురోజుల సమావేశాల్లోనూ చర్చించింది.

ఆర్థికాభివృద్ధికి శాంతి అవసరం

రక్షణమంత్రి కృష్ణమీనన్ ప్రసంగం

మటన్‌చెరీ, జనవరి 1

మనం సాధించుకొన్న స్వాతంత్ర్యాన్ని పటిష్ఠవంతమొనర్చుకొని, ఆర్థికంగా దేశాన్ని అభివృద్ధి చేసుకొనేందుకు సుస్థిరశాంతి అత్యంతావశ్యకమని రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

ఈవేళ సాయంత్రం మటన్‌చెరీలో జరిగిన పెద్ద బహిరంగసభలో మాట్లాడుతూ శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఇంకా ఇలా చెప్పారు.

జాతీయ స్వాతంత్ర్యంకోసం పోరాడిన వలసదేశాలన్నిటిలో భారతదేశంలోనే సుస్థిర వ్యవస్థ వుంటూ వచ్చింది, ఈనాడూ వుంది. దేశాభ్యుదయ సాధనకు సుస్థిర శాంతి ఎంతేని అవసరం.

మనదేశంలో సమానం, ఒడిదుడుకులులేని, క్రమబద్ధమైన ఆర్థికాభివృద్ధి, ప్రజాతంత్ర జీవనం విలసిల్లితేనే అంతర్జాతీయరంగంలో భారతదేశం తన కర్తవ్యం నిర్వర్తించగలుగుతుందని శ్రీ కృష్ణ మీనన్ అన్నారు.

అంతర్జాతీయ వ్యవహారాలలో ఈనాడు అడపాదడపా భారతదేశం మాట చెల్లుబడి అవుతున్నదంటే, అందుకు నలభైకోట్ల ప్రజలు ఒక్కటై భారత వైదేశికనీతి వెనుక నిలబడి వుండటమే ప్రధాన కారణమని ఆయన అన్నారు.

స్వాతంత్ర్యం సాధించిన అనంతరం దేశంలో జరిగిన అభివృద్ధి కృషిని గురించి ప్రస్తావించి ఆయన ఇలా చెప్పారు :

కొంతవరకు సంతృప్తికరమైన అభివృద్ధినే సాధించాం. అయితే ఇంకా సాధించవలసినది ఎంతో వున్నది. ప్రస్తుతం మనలను ఎదుర్కొంటున్న యిబ్బందులను చూసి నిరాశ చెందటం, నీరుగారిపోవటం కూడదు. అలాగే లేనిపోని ధీమాతో నిమ్మకు నీరెత్తినట్లూ వ్యవహరించరాదు.

ఆర్థికరంగంలో అభివృద్ధి వేగాన్ని త్వరిత మొనర్చాలన్, సామాజిక వ్యత్యాసాలను రూపుమాపాలనీ లక్ష్యంగా పెట్టుకొని మనం కృషి సాగిస్తున్నాం. జాతీయ స్వాతంత్ర్యం నిలుపుకోగలిగినప్పుడే మన లక్ష్యసిద్ధికి అవకాశ ముంటుందన్న విషయం మాత్రం విస్మరించకండి.

దేశంలో శాంతి భద్రతలను కాపాడవలసిన అవసరం గురించి చెప్తూ ఆయన ఇలా అన్నారు.

న్యాయ చట్టాలను అతిక్రమిస్తూ, వ్యక్తి స్వేచ్ఛను అరికట్టే ధోరణి చాలా ప్రమాదకరమైనది. చట్టాలకు లోబడి మాత్రమే అన్యాయాలను ఎదిరించాలి. హింసా చర్యలద్వారా ఏదీ సాధించలేరు అని శ్రీ కృష్ణ మీనన్ అన్నారు.

ఆంధ్ర మిల్లర్లవద్ద లక్షన్నర టన్నుల బియ్యం నిల్వలు

వెంటనే డెలివరీ తీసుకోవాలని కేంద్రానికి మిల్లర్ల సంఘం తంతి

హైద్రాబాద్, జనవరి 1

మిల్లర్లవద్ద వున్న బియ్యం నిల్వలను డెలివరీ తీసుకోవడానికి వెంటనే ఏర్పాట్లుచేయాలని ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్ల సంఘం కేంద్రప్రభుత్వాన్నీ, రాష్ట్ర ఆహారమంత్రినీ టెలిగ్రాం ద్వారా కోరింది.

మిల్లర్లవద్ద 1½ లక్షల బియ్యం నిల్వలు వున్నాయని వీరు అంటున్నారు.

కృష్ణ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలోని మిల్లర్లు 1957 సెప్టెంబరు నెలలో కేంద్రప్రభుత్వం నిర్ణయించిన రేట్లప్రకారం ఇటీవల వడ్లు కొన్నారు. విజయవాడలోని కేంద్రప్రభుత్వ ఆహార ఉద్యోగి నిల్వలను డెలివరీతీసుకో నిరాకరిస్తున్నారని మిల్లర్ల సంఘం పంపిన టెలిగ్రాంలో తెలియజేశారు.

మిల్లర్ల సంఘ కార్యనిర్వాహక వర్గ సమావేశం విజయవాడలో జరిగింది. గత సెప్టెంబరు నెల 14వ తేదీ నిర్ణయించిన రేట్ల ప్రకారం మిల్లర్లవద్ద వున్న నిల్వలను డెలివరీ తీసుకునేట్లు విజయవాడలోని ఉద్యోగికి ఆదేశించాలని కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

* * *

అఖిలభారతరిపబ్లికన్ పార్టీ అధ్యక్షవర్గం అకోలాలో గత శని, ఆది వారాల్లో సమావేశమైంది.

జాతీయ సమైక్యతకు సాధనంగా హిందీ

ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం విజ్ఞప్తి

తిరువనంతపురం, జనవరి 1

హిందీని జాతీయభాషగా క్రమేపీ అభివృద్ధి చేసుకోవడంద్వారా జాతీయ ఐక్యతకోసం కృషిచేసుకోవాలని దేశంలోని అన్నివర్గాల ప్రజలకూ ప్రజా సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం విజ్ఞప్తిచేస్తూ నేడొక తీర్మానం ఆమోదించింది.

నాలుగు రోజులుగా యిక్కడ జరుగుతున్న కార్యవర్గం సమావేశాలు నేటితో ముగిశాయి.

భాషా సమస్యపై కార్యవర్గం ఒక తీర్మానంచేస్తూ భారతీయ భాషలన్నింటినీ అభివృద్ధి చేయడానికి సమానంగా ప్రోత్సహించాలని కోరింది.

ఆ తీర్మానంలో ఇలా వుంది :

మన దేశానికి ఒక జాతీయ భాష వుండవలసిన ఆవశ్యకతను ప్ర. సో. పార్టీ జాతీయ కార్యవర్గం గుర్తించుతోంది. ఈ సమస్యను సుహృద్భావ వాతావరణంలో పరిష్కరించుకోవాలన్న విషయాన్ని కూడా అంగీకరించుతోంది. దేశసమైక్యతను పటిష్ఠం చేసుకొనేందుకూ, వివిధ రాష్ట్రాలమధ్య ఉత్తర ప్రత్యుత్తరాలను జరుపుకొనేందుకూ ఉమ్మడి భాషంటూ ఒకటి వుండటం తప్పనిసరిగా అవసరం. జాతీయ స్వాతంత్ర్యంకోసం పోరాడిన రోజుల నుండే అందరి సమ్మతితోనూ హిందీ జాతీయ భాషగా వుండాలని ఆమోదించాం. దీనిపై రాజ్యాంగం ఆమోద ముద్ర కూడా పడింది.

జాతీయ ప్రాముఖ్యం, జాతీయ అవసరంగల నిర్ణయాన్ని సవాలు చేయడానికి ఇటీవల ప్రారంభమైన వివాదాలనూ, ఉద్యమాలను చూసి పార్టీ కార్యవర్గం ఆందోళన పడుతోంది. జాతీయభాషగా హిందీని క్రమంగా అభివృద్ధి చేసుకోవడంద్వారా జాతీయ ఐక్యతకు దోహదం చేయవలసిందిగా దేశంలోని అన్నివర్గాల ప్రజలకు ప్రజాసోషలిస్టుపార్టీ విజ్ఞప్తి చేస్తోంది.

* * *

విజయవాడ, జనవరి 1

నూతన వత్సరావతరణ సందర్భాన రాత్రి 12 గంటలవేళ సర్వోదయ జాతీయ విద్యాపీఠ అధ్యాపకులు విద్యార్థి మిత్రులందరూ సీతారాంపురం (విజయవాడ) [illegible] శిఖరాగ్రముపై విశ్వశాంతిని అభిలషిస్తూ అఖండజ్యోతిని వెలిగించారు. గేయాలు పాడుకొంటూ [illegible] బృందగానం చేసి నూతన సంవత్సర శుభోదయాన్ని కాంక్షించారు.

మెట్రిక్ తూకాలు, కొలతల పద్ధతి

బొంబాయి, జనవరి 1

మెట్రిక్ తూకాలు కొలతల పద్ధతి బొంబాయి రాష్ట్రంలో 9 ముఖ్య నగరాలలో 1958 అక్టోబరు 1 వ తేదీన ప్రవేశ పెట్టబడుతుందని తెలుస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులకు కేంద్ర ప్రభుత్వ వాణిజ్యశాఖ ప్రతినిధులకు మధ్య ఇటీవల బొంబాయిలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం జరిగింది.

బొంబాయి, పూనా, అహ్మదాబాద్, రాజకోట, బరోడా, నాగపూర్, ఔరంగాబాద్, హోలార్, కొల్హాపూర్‌లలో మాత్రం ఈ మార్పు అమలు జరుగుతుంది. ముందు [illegible], పంచదార, ఉప్పు, నెయ్యి, బొగ్గు, ఉక్కు, సిమెంటు, బిస్కట్లు, రంగులు, మున్నగు వాటికి కొత్త పద్ధతి వర్తింప జేస్తారు.

తూనికలను, కొలతలను బొంబాయి బీహార్ రాష్ట్రాలలో తయారుచేస్తారు. ఇటీవల ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ అధికారులూ, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాల అధికారులూ సమావేశమై, మెట్రిక్ తూకాలను త్వరితంగా తయారుచేసే విషయమై చర్చలు జరిపారు. దేశం మొత్తంమీద 3 కోట్ల ఇనుప ఇత్తడి తూనికలు అవసరమవుతాయని ఈసమావేశంలో అంచనా వేశారు. విదేశాల నుంచి తూకాలను దిగుమతిచేస్తే మారక ద్రవ్యం అవసరమవుతోంది. కాబట్టి దేశంలోనే వాటిని తయారు చేయడం అవసరమని భావించారు. దేశంలో వున్న త్రాసులను కూడా మెట్రిక్ పద్ధతిలో తూచడానికి వీలయ్యేట్లు మారుస్తారు.

గేదెలు పోయినవి

గత నెల 30 వ తేదీ రాత్రి నా తాలూకు 2 గేదెలను ఎవరో తోలుకొని పోయినారు. ఒక దానికి గిన్నె కొమ్ములు, మూడో ఈత, సాడిది. రెండవది : పుల్లగరకు వచ్చిన పడ్డ. గిన్నె కొమ్ములు. జాడ తెలిసినవారు యీ క్రిందివారికి తెలుప ప్రార్థన.

అట్లూరు పూర్ణచంద్రరావు,
కుదరవల్లి P. O. గుడివాడతాలూకా

ప్రకటన

తూర్పు గోదావరిజిల్లా కడియం లోని "మాలా & అనమ్ ప్రైవేట్ లిమిటెడ్ అను కంపెనీని రద్దుచేయుటకు 25-11-57 వ తేదీన కడియంలోని రిజిష్టర్డు ఆఫీసులో జరిగిన ప్రత్యేక సమావేశంలో తీర్మానం ఆమోదించబడిందని యిందుమూలముగా తెలియజేయుడమైనది.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల అనుమతిన
మాలా& అనం ప్రైII లిమిటెడ్ తరఫున
(సం.) ఎ. వి. రెడ్డి, డైరెక్టర్.

నాగార్జున సాగర్ డామ్

చిట్ టెండరు నోటీసు

ఈ క్రింద సుదహరించిన పనులకు సీలు వేయబడిన టెండర్లు లెఫ్ట్‌బ్యాంక్ క్యాంప్స్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గారిచే 17-1-58 వ తేదీ సాయంత్రం గం. 4 ల వరకు, నల్గొండజిల్లా, దేవరకొండ తాలూకా, విజయపురి నార్త్ P.O., లెఫ్ట్‌బ్యాంక్ డామ్ సైట్ నందలి వారి ఆఫీసునందు తీసుకొనబడును. అదే రోజు సాయంత్రం గం. 5 లకు టెండర్లు తెరువబడును.

టెండరు ఫారములు, తదితర డాక్యుమెంట్లు 1-1-58 నుండి 15-1-58 వరకు సెట్ 1 కి రు. 5.10 న. పై. ఖరీదున, పై తెల్పిన వారినుండి లభించును.

పనిపేరు : లెఫ్ట్‌బ్యాంక్ నందు A. E. టైప్ క్వార్టర్సు నిర్మించుట.
ఎస్టిమేట్ ప్రకారం మొత్తం: 2460/-.
పని పూర్తి చేయుటకు కాలపరిమితి: ఆరుమాసములు.
కాంట్రాక్టుఫారం: లంప్‌సమ్.

టెండరు నోటీసు

గుంటూరుజిల్లా తెనాలి తాలూకా, ఇటూరు గ్రామ పంచాయితీకి ఈ క్రింద కనపరచిన బిల్డింగులు కట్టుటకు సీల్డు టెండర్లు ఈ దిగువ సంతకము చేసిన వారిచే పంచాయితీ ఆఫీసులో 6-1-58 (సోమవారం) తేది ఉదయం 11 గంటలకు తీసుకొనబడును. అదే రోజున 11½ గంటలకు టెండరుదార్ల సమక్షములో తెరువబడును. మిగతా విషయములు ఆఫీసు పనివేళ కాలములో తెలుసుకొనవచ్చును.

(1) పనిపేరు : 4 వ వార్డులో లైబ్రరీ రీడింగురూము - ఎస్టిమేటు : రు. 5000/-, డిపాజిట్టు : రు. 250/-
(2) పనిపేరు : 3 వ వార్డు రీడింగు రూము - ఎస్టిమేటు : రు. 1500/-, డిపాజిట్టు : రు. 75/-

(సం.) కె. చక్రపాణి,
కార్యనిర్వహణ అధికారి.
(ఇటూరు పంచాయితీ)

దిఇండియన్ మెడికల్ ప్రాక్టీషనర్స్
కో-ఆపరేటివ్ ఫార్మసీ అండ్ స్టోర్స్ లిమిటెడ్
అడయార్ : మద్రాస్-20

ఉత్తమ ఆయుర్వేద, సిద్ధ, యునాని ఔషధములు తయారు చేయువారు

ప్రకటన

నేటినుండి హైదరాబాద్‌లో కాచిగూడా స్టేషన్ రోడ్,
[illegible] ఆవరణలో సేల్సు డిపోను ప్రారంభిస్తున్నామని
[illegible] సంతోషముతో తెలియజేస్తున్నాము.

ఖమ్మంజిల్లాలో రు. 35 వేల పార్టీనిధి

ప్రజలు విరివిగా విరాళాలు యివ్వాలని జిల్లా కమ్యూనిస్టుకమిటీ అభ్యర్థన

ఖమ్మం, జనవరి 1

అనేక ప్రజాసమస్యలపై ఆందోళన జరిపి నూతన చైతన్యాన్ని కలిగించిన కమ్యూనిస్టుపార్టీ ప్రస్తుత ఆర్థిక దుస్థితిని అధిగమించేందుకు వీలుగా ధన, ధాన్యరూపంలో సహాయం చేయవలసిందని ఖమ్మంజిల్లా కమ్యూనిస్టుకమిటీ ప్రజలను అభ్యర్థించింది.

మొదటి జనరల్ ఎన్నికలనాటి నుంచి కమ్యూనిస్టుపార్టీ రైతు, కూలీ కార్మిక సంఘాలను పునర్నిర్మించి వాటిద్వారా వివిధ ప్రజాసమస్యలపై ప్రజలలో చైతన్యం కలిగిస్తూ ఆందోళన చేస్తూవుంది. [illegible] కాకుండా కాపాడాలనీ, కౌలుదారు చట్టంలోని 88 వ సెక్షన్ ననుసరించి భూస్వాముల మిగులు భూములు పేదలకు పంచాలని, బంజరాయి, పోరంబోకు మొదలయిన ప్రభుత్వ భూములనుంచి పేదలైన సాగుదార్లను తొలగించరాదని, వాటిని ప్లాను ప్రకారం పేదలకు పంచాలని, తద్వారా గ్రామీణ జనాభాలోని ఆకలిబాధను, నిరుద్యోగాన్ని తగ్గించాలని ఆందోళన చేస్తున్నది. కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మించాలని, సింగరేణి బొగ్గు గనులను విస్తృతపరుస్తూ కార్మికుల జీవన పరిస్థితులు బాగుపరచాలని, నాగార్జునసాగరం ఎడమ కాలువ మొదటి దశలో మునేరు దాటించి జిల్లాలోని అత్యధిక ప్రాంతాలకు త్వరలో నీటిసప్లయి గావించాలని ఆందోళన చేస్తున్నది. నైజాం కాలంనుంచి వైరా, పాలేరు మొదలైన ప్రాజెక్టుల్లోనూ, తదితర మెట్టప్రాంతాల్లోనూ పేరుకు పోయిన తక్కావీ అప్పులు, పోలీసు చర్యకు పూర్వం వున్న బాకీలను పూర్తిగా మాఫీచేసి తక్కినవాటికి వాయిదా బందీయిచ్చి వసూలు చేయాలని కమ్యూనిస్టుపార్టీ ఆందోళన చేసినది. జీవితావసర వస్తువులపై విధించిన అమ్మకపుపన్నుపైన ప్రజాభిప్రాయాన్ననుసరించి అనేక నిర్మాణాత్మక సవరణలు సూచించింది. విద్య, వైద్య, రవాణా సౌకర్యాల కోసం గ్రామ, పట్టణాభివృద్ధికోసం, హరిజన, కోయ మొదలైన వెనుకబడినప్రజలసంక్షేమం కోసం కృషి చేస్తున్నది.

గత పది సంవత్సరాల కాంగ్రెసు పాలన ఫలితంగా ప్రజల సమస్యలు పరిష్కారంగాక మిగిలి పోయినవి. తత్ఫలితంగా కమ్యూనిస్టుపార్టీ అనేక సమస్యలపై ప్రజలను కదిలించి నూతన చైతన్యాన్ని కలిగించింది ఫలితంగా వేల మంది కమ్యూనిస్టుపార్టీలో సభ్యులుగా చేరడానికి ముందుకు వస్తున్నారు. ఒకవైపున పార్టీ పెద్దఎత్తున అభివృద్ధి చెందుతున్నది మరొకవైపున ఆర్థిక చిక్కులు తీవ్రంగా ఎదుర్కొంటున్నది. తమపూర్తికాలం వినియోగించి పార్టీ నిర్మాణోద్యమంలో పాల్గొంటున్న కార్యకర్తలకు కనీసవృత్తి యివ్వలేకపోవడానికి జిల్లాలోని ముఖ్యకేంద్రాలలో ఆఫీసులు సక్రమంగా నిర్వహించలేక పోవడానికి కారణం ఆర్థిక దుస్థితే. నేడు జిల్లా తాలూకా, పట్టణ కమిటీలకు సుమారు 15 వేలుదాకా అప్పులున్నవి. ఈసంవత్సరం పార్టీనిర్మాణ కార్యకలాపాలు సాగించడానికి మరొక 20 వేల రూపాయలు అవసరమున్నది.

జిల్లాలో కష్టజీవులైన రైతు, కూలీలకు, కార్మిక, మధ్యతరగతి ప్రజలకు విద్యావంతులకు అనేక సంవత్సరాలుగా పార్టీకి రాజకీయ, నైతిక ఆదరాభిమానాలతోపాటు ఆర్థిక అండదండలనుకూడా యిచ్చి పోషించిన సత్సాంప్రదాయమున్నది. అడిగినదే తడవుగా శక్తికొలది తృణమో ఫణమో యిచ్చి దీవించే దాతలంతా మరోసారి పార్టీనిధికి ధనధాన్యరూపంలో విరాళాలిచ్చి తోడ్పడాలని కోరుతున్నాం.

తలవంచని వీరుడు సినిమా నవల అచ్చులోనున్నది.
వెల: 50 న. పై. వివరములకు: విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ.

తాసిల్దార్ తీర్పును ఖాతరుచేయని పోలీసు అమీను

రెవెన్యూమంత్రికి ఫిర్యాదు

గజ్వెల్, డిసెంబరు 31

మెదక్ జిల్లా గజ్వెల్ తాసిల్దారు ఇచ్చిన తీర్పును బుట్టదాఖలాచేసి కౌల్దారును బేదఖలు చేయుటలో గజ్వెల్ పోలీసు సబిన్స్పెక్టరు భూస్వామికి మద్దతిస్తున్నాడని మొన్న రైతు సంఘ నాయకులు శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డిగారు ఆంధ్ర ప్రదేశ్ రెవెన్యూమంత్రికిఫిర్యాదుచేశారు. తాసిల్దారు ఇచ్చినతీర్పును వెంటనే అమలు జరిపించాల్సిందిగా రెవెన్యూ మంత్రి కలెక్టరును ఆదేశించారు. ఇదేవిధంగా మహాసభ కార్యదర్శికి విజ్ఞప్తిని అందజేయగా వారు ఈ విషయం డి. ఐ. జి. కి తెలియజేసి విచారణ జరిపిస్తానని శ్రీ రామచంద్రారెడ్డి గారితో చెప్పారు.

గజ్వెల్లో 23, 24, 25 సర్వే నెంబర్లు వెంకయ్య అనే కౌల్దారు ఆధీనంలో వున్నాయి. వీటినిపట్టాదారు అమ్మజూపగా తనకు ప్రాధాన్యం ఇవ్వాలని కౌల్దారు కోరాడు. పట్వారీవద్ద రు. 500/-లు కూడా డిపాజిట్ చేశాడు. ఇదిలా ఉండగా గజ్వెల్ మున్సిపల్ కమిటీ కాంగ్రెసు చైర్మను ఈ భూమిని ఖరీదుచేసి కౌల్దారును బేదఖలు చేయబూనుకున్నాడు.

కౌల్దారుకు సగం భూమిపై హక్కు కలదనీ ఆ భూమిపై అతనిని బేదఖలు చేయకుండా చూడాలని పోలీసు సబిన్స్పెక్టరును కోరుతూ తాసిల్దారు ఉత్తర్వు జారీచేశారు. దానిని అమలు జరిపేందుకు సబిన్స్పెక్టరు నిరాకరించటాన్ని చూచి భూస్వామి తన పాలేళ్ళను పంపి ఈ భూముల్లోని మోటసామానులు కూలగొట్టించాడు. కౌల్దారు సిద్ధం చేసుకున్న నారును దొంగిలింపజేశాడు. కౌల్దారును దెబ్బలుకూడా కొట్టించాడు. అయినా కౌల్దారు చేసుకున్న ఫిర్యాదును అమీను ఆలకించినపాపాన పోలేదు. ఈవిషయాన్ని తెలియజేస్తూ వెంకయ్యగారు పోలీసు అధికార్లకు డిప్యూటీ కలెక్టరుకుకూడా ఫిర్యాదు చేశారు. తాసిల్దారుగారి తీర్పును అమలు జరిపించాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ అంతటా
50 వ రోజు
కురూపియైనా, కుంటియైనా పతియే సతికి పరమదైవమని ప్రబోధించే ప్రథమశ్రేణి సాంఘిక చిత్రం...
విశ్వప్రొడక్షన్స్ వారి
వద్దంటేపెళ్లి
నిర్మాత, దర్శకుడు... బి.విఠలాచార్య
కృష్ణా పిక్చర్సు రిలీజ్
RAMDAS
FLOODLIGHT

కౌన్సిలుకు ఓటింగ్ హక్కు ఇవ్వాలి

పొదిలి ఉపాధ్యాయ మహాసభ తీర్మానం

పొదిలి, డిసెంబరు 28

లెజిస్లేటివ్ కౌన్సిల్లో ఉపాధ్యాయ నియోజకవర్గాలలో ప్రాథమికోపాధ్యాయులకు ఓటింగుహక్కు నిస్తూ రాజ్యాంగాన్ని సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ పొదిలి తాలూకా ప్రాథమికోపాధ్యాయ సదస్సు తీర్మానించింది. సదస్సుకు రాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీ సింగరాజు రామకృష్ణయ్యగారు అధ్యక్షత వహించారు. 80 మంది ఉపాధ్యాయులు ప్రతినిధులుగా వచ్చారు.

మేనేజర్ల పిడికిలినుండి విముక్తిచేసి ఉపాధ్యాయుల సర్వీసుకు భద్రత, కౌన్సిల్లో ప్రాతినిధ్యం కల్పించిన కేరళ ప్రభుత్వాన్ని, గవర్నరును అభినందిస్తూ తీర్మానించారు. ఉపాధ్యాయుల సరాసరి పోటాను 40 నుండి 20 కి తగ్గించాలని, బడి యీడుగల పిల్లలందరినీ పాఠశాలలకు తెచ్చే కార్యక్రమాన్ని చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు. 1938 కు పూర్వం ఉన్న సెలవు నిబంధనలను అమలుపర్చాలనీ, కాన్పు సెలవులను మూడుమాసాలకు పెంచాలనీ, అన్ని సంస్థల క్రింద పనిచేయు ప్రాథమికోపాధ్యాయుల ఉద్యోగ విరమణ కాలము సం॥ 60 కు పొడిగించాలనీ ఉద్యోగానంతరం పెన్షన్, ప్రావిడెంటుఫండు, జీవితభీమా మున్నగు సౌకర్యాలు కల్పించాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల జారీచేసిన ఉత్తర్వుమేరకు 1957 ఏప్రిల్ నుండి అదనపు ఆరురూపాయల కరువుభత్యం ఎ. ఐ. డెడ్, హైస్కూలు ఉపాధ్యాయులందరికి వర్తింపజేయాలని అర్థించారు. జిల్లాబోర్డుల్లో ఉండే వివిధ సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయులకు సమానవేతనా లివ్వాలని, పాఠ్యపుస్తకాల జాతీయకరణవల్ల వివిధ ప్రెస్ లలో నిరుద్యోగులయే కార్మికులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని తీర్మానించారు.

తర్వాత శ్రీయుతులు పి. జానకిరామయ్య, కె. సి. ప్రియనాథంగార్ల అధ్యక్ష, కార్యదర్శులుగా నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది.

సభలుసమావేశాలు

విజయవాడ తాలూకా వణుకూరులో యువజనసంఘం ఆధ్వర్యాన ఈనెల 12, 13, 14 తేదీలందు చెడుగుడు పోటీలు జరుగుతాయి. పోటీల్లో పాల్గొనదలచినవారు దరఖాస్తులు 7 వ తేదీలోగా గ్రామ యువజన సంఘ కార్యదర్శికి అందజేయాలి.

బజారు ధరలు

విజయవాడ, జనవరి 2
(మధ్యాహ్నం 1 గం. వరకు)

బంగారం ధరలు

మేలిమిపొట్లా	109	0	0
[illegible]	108	0	0
నవరసు	72	0	0
వెండి 100 తులములు	184	0	0
1 తులము	1	14	6

ధాన్యం ధరలు

24 నెంబరు (కొత్తవి)	25	0	0
వంకసన్నాలు	22	12	0
12 నెంబరు	22	8	0
అక్కుళ్ళు	21	12	0
కుసుమ	21	8	0
కొణామణి	21	8	0

బియ్యం ధరలు

24 నెంబరు (కొత్తవి)	59	0	0
వంకసన్నాలు	55	0	0
12 నెంబరు	53	0	0
అక్కుళ్ళు	51	0	0
కుసుమ	51	0	0
కొణామణి	51	0	0

అపరాల ధరలు

మినుములు 240 శే॥	51/-	54	0	0
కందులు		34	0	0
నల్లపెసలు (నూగాడి)		48	0	0
పచ్చపెసలు 330		51	0	0
,, (కొట్టువి)	36/-	42	0	0
శనగలు (దేశవాళీ)		40	0	0
శనగలు (పంజాబు)		34	0	0
ధనియాలు 90 శే॥	13-0-0	15	0	0
ఉలవలు		26	0	0
[illegible]		48	0	0
పంచదార (ఉయ్యూరు)		100	7	0
కొబ్బరినూనె డబ్బా		40	0	0
[illegible] మణుగు		7	8	0
బెల్లం ,,	3-4-0	4	4	0
మిర్చి ,,	10-8-0	20	0	0
నీరుల్లి ,,	1-10-0	1	12	0
చింతపండు ,,	8-8/-	4-6/-		
,, కొత్తది ,,		5	12	0
నువ్వులనూనె ,,		33	8	0
వేరుశనగపప్పు 177 శే॥				
బస్తా(ఒక్కటికి)		55	0	0
గోదాము		55	12	0
,, నూనె మణుగు		15	7	0
,, కేక్ 160 శే॥		5	14	0
కొబ్బరికాయలు 1000				
కొత్త		117	0	0
సంచులు 100		107	0	0
[illegible]		99	0	0

ఆంధ్రాభ్యుదయోత్సవాల నాటకపోటీల ఫలితాలు

వాల్తేరు, డిసెంబరు 31

ఆంధ్ర విశ్వ విద్యాలయంలో ఈనెల 10 నుండి 28 వరకు జరిగిన ఆంధ్రాభ్యుదయోత్సవాలలో వివిధ నాటకాలు ప్రదర్శింపబడినవి.

శ్రీ బండారు నరసింహేశ్వరరావుగారి నటరాజ బహుమతిని చీరాల కళాశాల వారు పొందారు. వీరు ప్రదర్శించిన 'గుమాస్తా'లో గోపీ పాత్రధారి, విశ్వవిద్యాలయ విద్యార్థులు ప్రదర్శించిన 'ఫణి'లో శ్రీ పాత్రధారి డి.వి. నీలకంఠం ఉత్తమ నటనకు బహుమతుల నందుకున్నారు. నాటకాలకు శ్రీ లక్ష్మణరావు, శ్రీ సత్యనారాయణమూర్తిగారలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

రాజమండ్రి

కొండపల్లి వెంకట్రావుగారి స్మృతికి సంతాపం తెలియచేస్తూ రాజమండ్రి కవితా కళానికేతన్ వారు ఈనెల 21 వ తేదీన తీర్మానంచేశారు. వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

—నవయుగ రిలీజ్

సంపాదకవర్గం: మద్దుకూరి చంద్రశేఖరరావు (అధ్యక్షుడు), కాట్రగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరి బలరామమూర్తి (ప్రింటర్ ఎడిటర్ అండ్ పబ్లిషర్), కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర అచ్చు (ప్రింటర్స్), విజయవాడ – 2.